# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 29, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## స్వర్ణ గిరిలో వైభవంగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

### వేడుకలకు ముస్తాబవుతున్న ఆలయం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో,యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి

2వ పేజీలో..



# రబీలోనూ.. కష్టాలేనా?

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: యాసంగి (రబీ) సీజన్ ప్రారంభమైనా రైతుల జీవితాల్లో మాత్రం ఇంకా చీకటే రాజ్యమేలుతోంది. ఖరీఫ్‌లో ఎదురైన నష్టాల నుంచి ఇంకా కోలుకోకముందే మరోసారి సాగు పనులకు దిగిన రైతులు, ప్రభుత్వ హామీలపై ఆశలు పెట్టుకున్నా అవి క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా రైతు భరోసా సైతం సాంకేతిక కారణాలను కుంటి సాకుగా చూపుతూ అనేక మంది రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు అందలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

2 లో..

- ఆసరాగ నిలువని రైతు భరోసా
- కాగితాల పైననే ఎరువుల నిలువలు
- క్షేత్రస్థాయిలో తొలగని ఇబ్బందులు
- రైతుల గడప తొక్కనని పంట రుణాలు
- సవాలక్ష కొర్రీలు పెడుతున్న బ్యాంకర్లు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రుణమాఫీ పథకం సైతం యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకమంది రైతులు అర్హులు ఉన్నప్పటికీ బ్యాంకులోని ఆపరేటర్లు చేసిన తప్పిదాలకు కుటుంబ సభ్యులకు సంబంధం లేని ఇతర గ్రామాల వ్యక్తుల వివరాలను జమ చేయడంతో ప్రభుత్వం నిర్దేశించిన రెండు లక్షల రూపాయల రుణం పైబడి ఉండడంతో రుణమాఫీ పథకం ప్రయోజనం పొందలేకపోయిన సంఘటనలు కో కొల్లాలుగా ఉన్నాయి. వీటిపై దృష్టి సారించి క్షేత్రస్థాయిలో సమగ్రమైన వివరాలు సేకరించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రుణమాఫీకి అర్హులైన రైతుల వివరాలను ప్రభుత్వానికి పంపించి అక్కున చేర్చుకోవాల్సిన అధికార యంత్రాంగం అటువైపు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు ,విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

**ఆసరాగా నిలవని రైతు భరోసా....**

రబీ సీజన్ మొదలయ్యేలోపు రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ అవుతాయని అధికారుల ప్రకటనలు చేసినప్పటికీ, వాస్తవంగా చాలా మంది రైతుల ఖాతాల్లో ఇప్పటికీ ఆ నిధులు కనిపించడంలేదు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాల్సిన కీలక సమయంలో భరోసా నిధులు అందకపోవడంతో రైతులు ప్రైవేట్ అప్పుల వైపు మొగ్గు చూపాల్సి వస్తోంది. దీంతో సాగు వ్యయం పెరిగి, పంటలపై పెట్టుబడి భారంగా మారుతోంది.

**కాగితాలపైనే ఎరువుల నిల్వలు...**

వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం జిల్లాలో తగినంత ఎరువుల నిల్వలు ఉన్నాయని అధికారులు చెబుతున్నా,



2 లో..

# ధరల నియంత్రణపై.. నిఘా

- భారమైన ఇందిరమ్మ గృహాల నిర్మాణం
- నింగినంటిన మెటీరియల్ ధరలు
- ధరల నియంత్రణకు కమిటీ ఏర్పాటు
- అందుబాటులో లేని ధరలతో అవస్థలు
- ఆందోళనలో లబ్ధిదారులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం భూమిలేని, తక్కువ ఆదాయ కుటుంబాలకు శాశ్వత గృహ నిర్మాణము కల్పించే లక్ష్యంతో పథకాన్ని ప్రవేశపెట్టింది. లబ్ధిదారులకు సురక్షితమైన స్థిరమైన ఇళ్లను నిర్మించుకునేందుకు సహాయపడే నిమిత్తం ఉచిత భూమి, ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. 2024 మార్చి 11న ప్రభుత్వము రాష్ట్రంలో ఇందిరమ్మ గృహాల పథకాన్ని ప్రారంభించింది. ఇందుకుగాను రూ. 22,000 కోట్లు బడ్జెట్ కేటాయించింది. తెలంగాణ ఉద్యమ యోధులు కార్యకర్తలకు 250 చదరపు మీటర్ల ఉచిత భూమి, స్థలం ఇచ్చేందుకు



2 లో..

# ఉపాధి హామీ పథకం రద్దు చేస్తే ఊరుకునేది లేదు

- పేదల పార్టీ కాంగ్రెస్ - 140 ఏళ్ల ప్రజాసేవ చరిత్ర
- సర్పంచులు ప్రజల గుండెల్లో నిలిచేలా పనిచేయాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరిక

వలిగొండ, డిసెంబర్ 28 (ప్రభాతవార్త)

140 సంవత్సరాలుగా పేదల పక్షాన నిలబడి పోరాడుతూ దేశ స్వాతంత్రం సాధించి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వలిగొండ నుంచి కాటేపల్లి వరకు రూ.49.50 కోట్లతో నిర్మించిన రహదారిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు సుంకిశాల గ్రామంలో ఎన్ఆర్ఐ పైళ్ల మల్లారెడ్డి నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రబీలోనూ కష్టాలేనా..?

**(మొదటి పేజీ తరువాయి..)**

క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల డీలర్ల వద్ద యూరియా, డీఏపీ కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని చోట్ల ఒక ఎకరాకు అవసరమైన ఎరువులు కూడా అందక రైతులు ఎరువుల దుకాణాలు చుట్టూ చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఉన్న ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి.

**తొలగని క్షేత్రస్థాయి ఇబ్బందులు...**

విత్తనాల సరఫరాలో ఆలస్యం, నాణ్యతలేని విత్తనాల సమస్య రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. అధికారుల తనిఖీలు కాగితాలకేపరిమితమవుతుండటంతో అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. సాగునీటి లభ్యతలో అసమానతలు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కూడా రబీ సాగును ప్రభావితం చేస్తున్నాయి.రైతుల గడప తొక్కని పంట రుణాలు... ప్రభుత్వం ప్రకటించిన పంట రుణాలు ఇంకా రైతుల చేతికి అందడం లేదు. బ్యాంకులు ఒకదాని తర్వాత ఒక షరతులు పెడుతూ రుణాల మంజూరును ఆలస్యం చేస్తున్నాయన్న ఆరోపణలు రైతుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. భూమి రికార్డులు, ఈకేవైసీ, పాత బకాయిలు, కొత్త నిబంధనల పేరుతో రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. సాగు కాలం గడుస్తున్నా రుణాలు మంజూరు కాకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది...

**సవాలక్ష కొర్రీలు ...**

బ్యాంకర్లు విధిస్తున్న అనవసర నిబంధనలు చిన్న రైతులు, కౌలు రైతులకు శాపంగా మారాయి. రుణాలు అందకపోవడంతో అధిక వడ్డీలకు ప్రైవేట్ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది భవిష్యత్తులో రైతులపై మరింత ఆర్థిక భారం మోపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.రైతుల ఆవేదన... సీజన్ మొదలైంది, కానీ భరోసా లేదు. ఎరువులు లేవు. రుణాలు రావు. ఇలాంటప్పుడు సాగు ఎలా చేయాలి?" అంటూ పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.ముందు దారి ఏంటి..?..రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, ఎరువుల సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, బ్యాంకులపై ఒత్తిడి తీసుకువచ్చి పంట రుణాలను సకాలంలో మంజూరు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకపోతే యాసంగి కూడా రైతులకు మరో కష్టకాలంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాయి.

## ధరల నియంత్రణపై నిఘా

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్ణయించింది. పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని ప్రభుత్వము ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించింది. గ్రామస్థాయిలో విచారణ కూడా నిర్వహించారు. లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. గృహాలను మంజూరు చేసి నిర్మించుకోవాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి పథకాన్ని ప్రారంభించారు. ఉచితంగా ఇసుకను అందజేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గృహాలు మంజూరైనప్పటికీ లబ్ధిదారులు మాత్రం ఉత్సాహంగా లేరు. ప్రతిసారి ఏదో ఒక ఇబ్బంది ఎదురవుతుండడంతో గృహాల నిర్మాణము నత్త నడకన సాగుతున్నాయి. ప్రస్తుతము మెటీరియల్ ధరలు నింగి నంటాయి. లబ్ధిదారులకు ధరలు అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. మరోవైపు ఆందోళన చెందుతున్నారు. గృహాల నిర్మాణము భారంగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక దశలో ప్రభుత్వము అందజేసే ఐదు లక్షల రూపాయలు సరిపోవడం లేదని అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు నిర్మాణ విషయంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. కంకర, ఇటుకలు, సిమెంట్ ధరలు పెరిగాయి. దీంతో అదనపు భారం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. సూర్యాపేట జిల్లాలో కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో 4536 గృహాలు మంజూరయ్యాయి. ప్లాస్టింగ్ దశలో 99 గృహాలు, పునాది దశలో 2,189 గృహాలు, ప్రహరీ దశలో 928 గృహాలు, స్లాబ్ దశలో 1320 గృహాలు ఉన్నాయి. వ్యాపారస్తులు నిర్మాణ సామాగ్రిని పెంచడంతో ఇందిరమ్మ గృహాలతో పాటు ఇతర నిర్మాణాలపై కూడా ప్రభావం పడుతుంది. ఒక టిప్పర్ కంకర ధర రూ.9,500 ఇంతకుముందు ఉండగా ప్రస్తుతం రూ.12,500 రూపాయలకు పెరిగింది కంకర ధర విపరీతంగా పెరగడంతో గృహాల నిర్మాణము ఎలా అని ఆలోచనలో పడ్డారు. కంకర లేకుండా గృహాల నిర్మాణము ఇబ్బందిగా మారింది. 2000 ఇటుకల ఖరీదు ఇంతకుముందు పదివేలు ధర పలకగా ప్రస్తుతం 20వేలకు చేరిందని లబ్ధిదారులు వాపోతున్నారు. దీంతో ప్రభుత్వం అందజేసే ఐదు లక్షల రూపాయలు సరిపోవడము ఇబ్బందికరంగా మారిందని పేర్కొంటున్నారు. ధరలు చుక్కల నిండటంతో ఏమీ పాలు పోనీ పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వము డబల్ బెడ్ రూమ్ గృహాల పథకాన్ని ప్రవేశపెట్టగా ఆచరణలో పూర్తిస్థాయిలో అమలు జరగలేదు. కొన్నిచోట్ల గృహాలు నిర్మాణానికే పరిమితమయ్యాయి. నేటికీ సదరు గృహాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ గృహాలు తమకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తాయని ఆశించినప్పటికీ ప్రభుత్వం అందజేసే ఆర్థిక సహాయం పెంచినప్పటికీ కూడా మెటీరియల్ ధరలు ఆకాశాన్ని అంటడంతో అవస్థలు తప్పడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. ధరల నియంత్రణలకు ప్రభుత్వము జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. సదరు కమిటీలు ధరల పరిస్థితిని గుర్తించి నియంత్రించే చర్యలను చేపట్టాల్సి ఉంటుంది. సమావేశాలు నిర్వహిస్తూ లబ్ధిదారుల సమస్యలను చర్చిస్తున్నారు. ఈ కమిటీలలో గనులు, భూగర్భ శాఖ అధికారులతో పాటు తహసిల్దార్, ఎంపీడీవో, గృహ నిర్మాణ శాఖ ఏఈ సభ్యులుగా ఉంటారు. వీరందరూ ఆయా దుకాణాల యాజమాన్యంతో సమావేశాలు నిర్వహించి ధరలు అదుపులో ఉండేలా నియంత్రించేలా చర్చించాల్సి ఉంటుంది. నామమాత్రపు సమావేశాలతో ప్రయోజనం లేకుండా పోతుంది. క్షేత్రస్థాయిలో ఆయా దుకాణాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నారు. తుదకు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు నష్టపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. యజమానులు అధిక ధరలకు మెటీరియల్ అమ్మితే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నప్పటికీ ఎక్కడా కూడా అమలు జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ గృహాల నిర్మాణము ఏ స్థాయిలో ఉన్నాయో పరిశీలిస్తున్నారు. అందుకు అనుగుణంగా బిల్లులను మంజూరు చేస్తూ చెల్లిస్తున్నారు. కానీ మెటీరియల్ ధరలు పెరగడంతో లబ్ధిదారులపై భారం పడుతుంది. ముందుగా పెట్టుబడి పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఇసుక ఉచితంగా సరఫరా చేస్తున్నప్పటికీ కొంత మేరకు కొరత ఏర్పడింది. ఇది కూడా లబ్ధిదారులకు సమస్యగా మారింది. పథకాన్ని ప్రారంభించి సంవత్సరం కావస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ధరల నియంత్రణపై అధికారులు దృష్టి సారించి గృహాల నిర్మాణము ముందుకు సాగేలా చూడాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పథకం రద్దు చేస్తే ఊరుకునేది లేదు

**(మొదటి పేజీ తరువాయి..)**

అనంతరం వలిగొండలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎన్ఆర్ఐ సైళ్ల మల్లారెడ్డితో కలిసి రోడ్డును ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ!!దేశంలో అనేక పార్టీలు వస్తూ పోతున్నా, 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించి ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.2005లో ప్రధాని డా. మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించామని గుర్తు చేశారు. ఆ పథకాన్ని రద్దు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నేతృత్వంలో అడ్డుకుని, దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి కొనసాగింపుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఇందిరా, రాజీవ్ గాంధీల ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. గ్రామాభివృద్ధికి రోడ్లే వెన్నెముకభువనగిరి-చిట్యాల రహదారిని రూ.150 కోట్లతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించనున్నట్లు, పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు. అలాగే వలిగొండ-వెల్వర్తి-మొగిలిపాక మీదుగా మోత్కూర్ వరకు రూ.50 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రకటించారు. రోడ్ల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగై, భూముల విలువ పెరుగుతుందని చెప్పారు.సర్పంచులు ప్రజా సేవలో ఆదర్శంగా నిలవాలినూతనంగా గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులను వలిగొండలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు పార్టీలకతీతంగా పనిచేసి ప్రజల గుండెల్లో నిలవాలని మంత్రి సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యేల వ్యాఖ్యలుభువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి మాట్లాడుతూ!! సర్పంచులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కీలక పాత్ర పోషించాలని, ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి మాట్లాడుతూ!!గత రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 90 శాతం సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సంగం భీమలింగేశ్వర స్వామి వద్ద మూసీ నదిపై రూ.50 కోట్లతో హైలెవల్ వంతెన నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్రావు, ఆర్డీవో శేఖర్రెడ్డి, తహసీల్దార్ దశరథ్, ఎంపీడీవో జలంధర్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతన సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా సాగేందుకు యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ పోలీసు బందోబస్తు పర్యవేక్షించారు.



## స్వర్ణ గిరిలో వైభవంగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**



ఆలయంలోవైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇల వైకుంఠపురం లావిరాజిల్లుతున్న యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలోరేపటి నుంచి జనవరి 8 వరకు పది రోజులపాటువైకుంఠ ఏకాదశి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలలో భాగంగాప్రతిరోజూ శ్రీ స్వామివారికి విశేష అలంకరణ సేవలునిర్వహించబడతాయి.కోరినకోరికలుతీర్చేకొంగుబంగారంలా ప్రసిద్ధి చెందినస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించనున్నారు.మంగళవారం వైకుంఠ ఏకాదశి రోజున,శ్రీదేవి,భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారువేకువజామున ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలోప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఆన్లైన్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.పది రోజులపాటు భక్తులు కనీ విని ఎరుగని విధంగాస్వామివారి అలంకరణ సేవలు అత్యంతవైభవంగానిర్వహించబడతాయి.అలాగే ఆధ్యాత్మికతకు తోడుగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నారు.స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికిఅన్న ప్రసాదం అందజేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసంప్రత్యేక పార్కింగ్ సదుపాయం,ఆలయ పరిసరాలు , పురవీధుల్లో మంచినీటి వసతి కల్పించనున్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలనిఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.భక్తులకు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు...వైకుంఠ ఏకాదశి కోసం విస్తృస్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలుమానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణ తెలిపారు. స్వర్ణగిరిలో 10 రోజుల పాటు వైకుంఠ ఏకాదశి వేడుకలుజరుపనున్నామని తెలిపారు.భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందికలగకుండా నాలుగు పార్కింగ్ జోన్లు నలువైపులా క్యూలైన్లు, క్యూలైన్లలో ఎగ్జిట్ ద్వారాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. అధికారులు, రాచకొండ పోలీసులుఇచ్చిన సూచనలు మేరకు భక్తులకు ఎలాంటిఅసౌకర్యాలు కలగకుండా పట్టుదితమైన చర్యలుతీసుకుంటున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### ప్రజాస్వామ్యానికి బలమైన పునాది కాంగ్రెస్ పార్టీ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, వట్టిమర్తి, బొంగోనిచెర్వు గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచులు పార్టీ జెండాను ఎగురవేసి నినాదాలు చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసినది కాంగ్రెస్ పార్టీయేనని, ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు.

### గుండ్రాంపల్లిలో..

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ దేశ స్వాతంత్ర్య సాధన నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ పెంచడానికి, ప్రజలు తిండి లేకుండా పస్తులు ఉండే పరిస్థితి ఉండకూడదనే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### పెద్దకాపర్తిలో..

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం



అనేకమంది త్యాగధనులు అందించిన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఉపసర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, ఏర్పుల వెంకన్న, సాగర్ల నాగరాజు, ఆనగంటి నరేష్, నూతి వెంకటేశం, బైరగోని భిక్షం, గుండెబోయిన నరసింహ, ఒర్సు కృష్ణ, పొట్లపల్లి లింగస్వామి, కురు ఈదయ్య పాల్గొన్నారు.

### చిన్నకాపర్తిలో..

మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు కాంగ్రెస్ పార్టీ పునాది వేసిందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన ఘనత సోనియా గాంధీదేనని గుర్తుచేశారు. ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్యరఘు, వార్డు సభ్యులు వలిగొండ కవిత సత్యనారాయణ, రుద్రారపు లక్ష్మణ్, దేశపాక మధు, మాజీ ఉపసర్పంచ్ ఆవుల రమేష్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు అశోక్ పాల్గొన్నారు.

### బొంగోనిచెర్వులో..

మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కందాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఎగురవేశారు. గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య,





ఉపసర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు గుణమాల భిక్షపతి, తీగల శ్రీధర్ రెడ్డి, రాజ్యలక్ష్మి, కట్ట సత్యనారాయణ సంధ్య, బండారు రాఘవరెడ్డి పుష్ప, పాటి అశోక్ రెడ్డి, సామిడి యాదిరెడ్డి, కొలను బుచ్చిరెడ్డి, బొబ్బలి నర్సి రెడ్డి, యానాల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

### వట్టిమర్తిలో..

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వట్టిమర్తి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు జాల యాదగిరి పార్టీ జెండాను సర్పంచ్ మేడి శ్రీలతశ్రీను, సింగిల్విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఐతరాజు సత్యం బాబు లతో కలిసి ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాభివృద్ధికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. దామనూరి కృష్ణ, బూరుగు రవి, ఎండి సలీం, బుర్రి నర్సిరెడ్డి, బూరుగు ముత్యం శెట్టి, సొల్లేటి రవి, వెంపల నరసింహ, బెల్లపు రమేష్, బెల్లపు యశ్వంత్ పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 28**

దేశానికి స్వాతంత్యం తెచ్చిన పార్టీ,తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందరి ఆకాంక్షను నెరవేర్చినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు నార్కెట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం కొత్త భారతదేశ ఆవిష్కరణకి నాంది అని అభివర్ణించారు.పరాయి పాలన బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసిన పార్టీ అని కొనియాడారు.దేశ ప్రజల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన త్యాగాలు,పోరాటాలు, సేవలతో నూట నలభై సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని అన్నారు. పార్టీ జెండా ఆవిష్కరించి అందరికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ జేరిపోతుల భరత్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ



నాయకులకు వడ్డే భూపాల్ రెడ్డి, ఎంపీటీసీల జిల్లా ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ,సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, బాణాల భాస్కర్, వేముల నరసింహ, యానాల రాంరెడ్డి, రాధారపు విజయలక్ష్మి,జిల్లా మహేష్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, వేముల వెంకన్న,బోడ శంకర్, గడ్డం పశుపతి,ప్రజ్ఞాపురం సత్తి, ఎస్కె సమ్మద్, మాదాసు నరసింహ, ఎండ్ అజీజ్, ఐతరాజు వెంకన్న,తిరుగుడు రవి, సంపత్,శ్రీపతి గణేష్, జిల్లా చిన్న,మంద శ్రవణ్, ప్రసాద్,మేడి నవీన్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 28**

డిసెంబర్ 30 నుండి జనవరి 1వరకు వికారాబాద్ లో జరిగే 14 సంవత్సరాల లోపు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తూ బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చిరుమర్తి కీర్తి శ్రీ ఎంపికయ్యారు. ఆమె ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూకుట్ల నరసింహ, ఇంచార్జి



ప్రధానోపాధ్యాయులు నరేష్, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థిని నల్గొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం తమ సొంత గర్వకారణంగా ఉందని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుకుట్ల నరసింహ.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 28:**





రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై సందీప్ రెడ్డి తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బాణావత్ గాంధీ నాయక్ (55) మండల కేంద్రం నుండి మేళ్లచెరువు వైపు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. అదే క్రమంలో మండల కేంద్రం నుండి మేళ్లచెరువు వైపుకు టిప్పర్ వెళ్తుంది. బైకును టిప్పర్ ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో టిప్పర్ ద్విచక్ర వాహనంను తగలడంతో బైక్ పైనుంచి వ్యక్తి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని కుమారుడు వెంకట రమణ నాయక్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం హుజూర్నగర్ ప్రభుత్వ దావకానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## దాతల సహకారంతో మాలాదారులకు అన్న ప్రసాద వితరణ

**నకిరేకల్ ప్రభాత వార్త డిసెంబర్ 28..**



నకిరేకల్ పట్టణంలో పన్నాలగూడెంలోని పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అయ్యప్ప మాలదారులకు శివ స్వాములకు భవాని స్వాములకు మాలదారుల స్వాములకు నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమం అన్నదాన కమిటీ సభ్యులు సంజీవరెడ్డి రావిరాల దయాకర్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపడుతున్నారు మాలాదారులకు అన్న ప్రసాదం అందించే భాగ్యం కేవలం దీక్ష కాల సమయంలోనే కలుగుతుంది కాబట్టి దాతలు ముందుకు వచ్చి ఈ సదా అవకాశాన్ని భక్తులకు వినియోగించుకోవాలని ఆలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి అన్నారు ఆదివారం నాడు అన్న ప్రసాద వితరణ దాతృత్యం అందించిన జాల అంజిరెడ్డి ధర్మపత్ని పద్మ దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు జాల అంజిరెడ్డి మాట్లాడుతూ మాలాదారుల స్వాములకు అన్నదానం చేయడం నాకు చాలా అదృష్టంగా భావిస్తున్నాను ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఆరాల వెంకన్న స్వామి శేషరాజుపల్లి వీరస్వామి బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి స్వామి లక్ష్మి కాంత్ స్వామి సిగ శీను స్వామి తేలుకుంట్ల రాజు స్వామి భవాని స్వాములు మాలధార స్వాముల అధిక సంఖ్యలో పాల్గొన్నారు అన్న ప్రసాద వితరణ చేసిన భక్తులకు కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు

## ముక్కోటి" ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 28** ముక్కోటి ఏకాదశి సందర్భంగా నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈనెల 30న నిర్వహించనున్న ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. ఆదివారం కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ మరియు కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆలయ చైర్మన్,కమిటీ సభ్యులు ఆయనను ఆహ్వానించారు. కార్యక్రమంలో యాద వెంకన్న, దోసపాటి కోటేశ్వర్,చల్లా వాసుదేవ్,మట్టిపల్లి శ్రీనివాస్, బూరుగు జనార్ధన్,ఇడుకుళ్ళ బిక్షమయ్య, దోసపాటి రఘు, బండారు రాంబాబు, బండారు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీ బీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి



**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

బిజెపి కేంద్ర ప్రభుత్వం వీ బీ జి రామ్ జి పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పిసిసి పిలుపు మేరకు ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీ బీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొళ్ళ నర్సిరెడ్డి అధ్యక్షతన ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో సోనియాగాంధీ సారథ్యంలో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఏర్పడిన ప్రభుత్వం హయంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు పట్టణాలకు వలస పోకుండా తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించకుండా కావాలనే పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేరు మార్చటం జాతిపిత మహాత్మా గాంధీని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అవమానపరుస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరారు. వారు తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ, గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్ దున్నా లింగయ్య, నాగవరపు రాము, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,, షేక్ నాజీయా రియాజ్, గుండు విజయ రామారావు, పల్లపు శ్రీనివాస్, కాసాని శివకృష్ణ,పాతకోట్ల రాము,షేక్ మోలానా, జలాలుద్దీన్, శ్రీరాముల శ్రీనివాస్, పాలకి రవి, పాండవ నరసయ్య, తరుణ్ రెడ్డి,నక్క సతీష్ దున్న దినేష్,దున్న శ్రీను, మన్నేం సత్యనారాయణ రెడ్డి, అరవింద్, బాలేమియా పాల్గొన్నారు.

## లింగస్వామి రచించిన ముకువారు నవల పుస్తక ఆవిష్కరణ

**అనంతగిరి డిసెంబర్ 28 ప్రభాత వార్త:**



ప్రముఖ నల్లగొండ రచయిత దాసరి లింగస్వామి రచించిన ముకువారు నవల పుస్తక ఆవిష్కరణ ఆదివారం జరిగింది.మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గల గీత మందిరంలో సాహితి కళాపీఠం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ గోపతి లలితమ్మ చేతుల మీదుగా నవలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లెటూర్లో ఒక నవల పుస్తక ఆవిష్కరణ జరగడం విశేషమని అన్నారు.అనంతరం ముకువారు నవల రచయిత లింగస్వామి మాట్లాడుతూ తన నిజ జీవితంలో జరిగిన సంఘటనను,యదార్థ గాథలను,భూస్వామి వ్యతిరేక పోరాటా కథాంశాలను నవలలో పొందుపరిచానని తెలియజేశారు.సాహితి కళాపీఠం అధ్యక్షుడు లింగమూర్తి మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ఎన్నో రచనలను రచించి రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందిన లింగస్వామి ముకువారు నవల పుస్తక ఆవిష్కరణ సాహితి కళాపీఠం ఆధ్వర్యంలో జరగటం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ నవల ముందుందు పరిశోధక విద్యార్థులకు దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్త ఉప్పాల కృష్ణమూర్తి,లక్ష్యా కళాశాల అధినేత సతీష్,ఉపాధ్యాయులు హుస్సేన్,ఉపేందర్,బొంకురి బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సదస్సుకు తరలిన ఉపాధ్యాయులు




**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

జనగామలో జరిగిన రాష్ట్ర యుటిఎఫ్ విద్యా సదస్సుకు మండలం నుండి యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఆదివారం తరలి వెళ్లారు. పలువురు రాష్ట్ర నాయకులు విద్యా సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రామదాసు, బుర్రి శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసే వరకు ఉద్యమం ఆగదు




**చిలుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి సస్పెండ్ అయ్యేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదని ఎం ఎస్ పి జాతీయ నాయకుడు వంగూరి ఆనంద్ రావు, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు వద్దేపల్లి కోటేష్ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పొంగు సూరిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం ఆరవ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేష్ మరణానికి కారకులైన పోలీసులందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం హత్య కేసు నమోదు చేసి అందరిని సర్వీసు నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ ఐ సురేష్ రెడ్డి పై చర్యలు తీసుకోకపోతే స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఎస్ పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎం ఎస్ పి భువనగిరి యాదాద్రి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా నాయకులు సిద్దెల శ్రీనివాస్ మాదిగ, రామారావు మాదిగ, అశోక్ మాదిగ, మహేష్ మాదిగ, శ్రీను మాదిగ పాల్గొన్నారు.

## గౌడ అన్నదాన సత్రం కరపత్రం ఆవిష్కరణ

**చిలుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి మహా క్షేత్రం మట్టపల్లి లో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ మరియు నాలుగు అదనపు గదుల ప్రారంభోత్సవ ఆహ్వాన కరపత్రాలను శుక్రవారం మండల కేంద్రంలో గౌడ సంఘ అధ్యక్షులు గౌడ అన్నదాన సత్రము ప్రారంభకులు దొంత గాని రాముడు గౌడ్ ఆవిష్కరించారు. ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వారా దర్శనము చేసుకొని లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు పొందగలరని తెలిపారు. గౌడ అన్నదాన సత్రము అభివృద్ధికి గౌడ కులస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గోవిందరావు, ఎరగాని నాగేంద్రబాబు, కడియాల వెంకటి, బండి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరించిన నూతన సర్పంచ్

**అనంతగిరి డిసెంబర్ 28 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కత్తం జ్ఞానేందర్ రెడ్డి పరిష్కరించారు.కొంత కాలంగా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన సర్పంచ్ ఏఈ సీతారాం తో మాట్లాడి 25 కేవీ కెపాసిటీ కలిగిన కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జ్ఞానేంద్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.కార్యక్రమంలో జేఎల్ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి



**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం ఒక అర ఎకరంలో చేయాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త , కిసాన్ సేవా రత్న పురస్కారం గ్రహీత డాక్టర్ మెులుగూరి గోపయ్య (గోపి ) కోరారు. ఆదివారం నడిగూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కార్యక్రమం లో ఆయన రైతులతో మాట్లాడారు. . ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాగులో అనేక మార్పులు వచ్చాయని ధీంతో జబ్బులతో భాధ పడుతున్నామానామన్నారు. గత అరవై ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో నేల పూర్తిగా దెబ్బతి న్నదన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని, పంట మన ఆరోగ్యం అన్నారు. అనంతరం సహజ సిద్ద పద్ధతులతో చీడ పీడల నివారణ, భూసారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం, రామాపురం గ్రామాల సర్పంచ్ లు దున్న శ్రీనివాస్, భూత్కూరి వెంకట రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కంప చెట్ల తొలగింపు



**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

మండలంలోని బృందావనపురం గ్రామ చెరువు కట్ట సమీపంలో ఆదివారం కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కంభం పాటి సరిత చైతన్య, ఉప సర్పంచ్ పుట్టా సైదమ్మ రమేష్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గుబురుగా పెరిగిన కంప చెట్లను తొలగించి వెళ్లే చదుకు సౌకర్యం కలిగేలా చేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అనంతగిరి డిసెంబర్ 28 ప్రభాత వార్త:**



0కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో హస్తం పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ లౌకిక, ప్రజాస్వామ్య, న్యాయమైన, సమగ్రమైన భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు.దేశ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తూ,దేశ రక్షణలో తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ గడచిన 141 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని,దేశ పురోగతిలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ముఖ్యంగా ఈ ఘన చరిత్ర కేవలం రాతలతో లిఖించింది కాదని, ఇది కార్యకర్తల చెమట చుక్కలై సిరా చుక్కలై రాసిన చరిత్ర అన్నారు. సామాన్యుడి గొంతుకగా మారి,దేశ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి వాసు,బుర్ర పుల్లారెడ్డి, చందూరు వెంకటేశ్వర్లు,దేగ కొండయ్య,ముత్తినేని కోటేశ్వరరావు,జొన్నలగడ్డ కోటేశ్వరరావు,వివిధ సర్పంచ్లు, అభిమానులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో ఘనంగా కాంగ్రెస్ 140 వ ఆవిర్భావదినోత్సవం

**గుర్రంపోడు, ప్రభాతవార్త,డిసెంబర్ 28**

:గుర్రంపోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1885 డిసెంబర్ 28న ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, స్వతంత్ర భారత నిర్మాణంలో కాంగ్రెస్ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. గాంధీ,నెహ్రూ వంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ



కృషి చేయాలని జగదీశ్వర్ రెడ్డి కోరారు.జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,చనమల్ల జగదీశ్వర్ రెడ్డి,జాల చిన్న సత్తయ్య యాదవ్,చనమల్ల యాదవ రెడ్డి,మరెడ్డి యాదగిరి రెడ్డి,కమతం జగదీశ్వర్ రెడ్డి,మేడి వెంకన్న,మండల కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నూతన సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**త్రిపురారం, డిసెంబర్ 28. ప్రభాతవార్త:.**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పేదలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు దేశ సమైక్యత, సమగ్రత, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుదన్ను అని వారి సంక్షేమం కొరకు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, నాయకులు అనంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి,కసిరెడ్డి నరేష్, గట్టు యాదగిరి, పాండు నాయక్ తదితరులున్నారు.

## కామ్రేడ్ నల్లు శేఖర్ రెడ్డికి సీపీఎం నివాళులు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 28 (ప్రభాత వార్త)**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సీపీఎం సీనియర్ నాయకులు, కాసర్లపాడు మాజీ సర్పంచ్ కామ్రేడ్ నల్లు శేఖర్ రెడ్డి మృతదేహంపై సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అరుణ పతాకం కప్పి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు నివాళులు అర్పించారు. అనంతరం కామ్రేడ్ నల్లు శేఖర్ రెడ్డి మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం బీబీనగర్ ఎయిమ్స్ కళాశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఉప్పు సత్యనారాయణ, మచ్చ నరసయ్య, సకినాల జానయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త**

: భువనగిరి పట్టణ పరిధిలోని ఆరోరా కళాశాల సమీపంలో చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రాయగిరి కి చెందిన సఫియోద్దీన్ వ్యక్తిగత సమస్యలతో సతమతమవుతూ రెండు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గ్రామీణ పోలీసులు దర్యాప్తులో భాగంగా ఫోన్ లొకేషన్ ఆధారంగా సంఘటన స్థలానికి చేరుకొని చెట్టుకు ఊరేసుకొని మృతి చెందినట్లు నిర్ధారించి మృతదేహ





## ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:**



జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవాన్ని హాలియా మున్సిపాలిటీలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలవేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అంబేద్కర్ వంటి మహానుభావుల ఆలోచనలతో ముందుకు సాగిస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలని, పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మిట్టపల్లి వాసులు, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మాజీ యూత్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినిద్దీన్, పాంపాటి శ్రీనివాస్, పొదిలి కృష్ణ, నేర్మటి వెంకటరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ మదన్ రెడ్డి, పగడాల నాగరాజ్ యాదవ్, తక్కెలపల్లి సైదులు, నకిరేకంటి సైదులు మాదిగ, కొత్తపల్లి ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, గడ్డం రమణయ్య, వర్కాల శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్, ఎడవెల్లి రంజిత్, శ్రీనివాస్, శేఖర్, యేసు రాజు, కొండలు, ఆనంద్, మహేష్, వెంకటేశ్వర్లు, సురేందర్, కొండల్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ వేడుకలు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 28 (ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. శిగ నసీర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పెసర సతీష్ రెడ్డి, అర్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భైరబోయిన సైదులు, భైరబోయిన మహారాజు, మొదటి వార్డు సభ్యుడు సాయిని వీరస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమారి మల్లయ్య, కోపూజు అశోక్, పోలోజు మదనాచారి, తుంగతుర్తి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బిగి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి రాజు, ఈదా కోటి ప్రసాద్, సేవాదళ్ కాంగ్రెస్ నాయకుడు మామిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి 2వ అడ్షినల్ జూనియర్ల సివిల్ జార్జ్ స్వామి దర్శనం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 28(ప్రభాత వార్త)**

సూర్యాపేట జిల్లా మంచాల మమతా గ్రామంలో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రాన్ని ఈ రోజు 2వ అడ్షినల్ జూనియర్ల సివిల్ జార్జ్ స్వామివారు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారా రజిత జనార్ధన స్వామి, గణపురం నరేష్, ఇంద్రారెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. స్వామివారి పూజార్చనను దర్శనార్థులు గౌరవభావంతో అభినందించారు.

# నాగార్జున సాగర్ వార్త

## గర్మా నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జటావత్ రవి నాయక్

**పెద్దవూర డిసెంబర్ 28 ప్రభాతవార్త**



మండల పరిధిలోని తుమ్మచెట్టు ఎక్స్ రోడ్డు వద్ద పీ ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్, పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ బీనా నాయక్ నివాసంలో వారి తండ్రి కీర్తిశేషులు రామవత్ గర్మా నాయక్ చిత్ర పటానికి బీ ఆర్ ఎస్ పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు,చింతపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జటావత్ రవి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎస్ టీ సెల్ పెద్దవూర మండల అధ్యక్షులు రమావత్ రవి నాయక్, పీ ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్ రామావత్ కిషన్ నాయక్, బీ ఆర్ ఎస్ పార్టీ లీడర్ శంకర్ నాయక్,టీచర్ రవి నాయక్, రమావత్ వినోద్ నాయక్,రమేష్ నాయక్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**పెద్దవూర డిసెంబర్ 28 ప్రభాతవార్త**



పెద్దవూర మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వబ్బు యాదగిరి గౌడ్ పార్టీ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయితబోయిన వెంకటయ్య గౌడ్, అయితబోయిన సతీష్ గౌడ్, ఊరే శేఖర్,రెబెల్లి ఎల్లేష్, రాజు, రఘు,ఊరే మురళి,ఊరే లక్ష్మణ్,ఊరే చిన్ని, వెంకన్న పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు

**గుర్రంపోడు, ప్రభాతవార్త,డిసెంబర్ 28**




:ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన గుర్రంపోడు మండల కేంద్ర సర్పంచ్ జాల యాదయ్య యాదవ్,పిట్టలగూడెం సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి లను ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వడ్డిరెడ్డి శివారెడ్డి,దాము యాలాద్రి, పోలేపల్లి శేఖర్ లు ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ ..తమ గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మండల ప్రజలకు తెలియజేయడానికి ప్రెస్ క్లబ్ సభ్యులు సహకరించాలని కోరారు.

## సొంత నిధులతో బీటీ రోడ్డుకు మరమత్తులు

తుర్కపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ నుండి చిన్నలక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని గ్రామ ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల నూతనంగా ఎన్నికైన చిన్న లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి తమ స్వంత నిధులు వెచ్చించి, మాదాపూర్ గ్రామం నుండి చిన్న లక్ష్మాపూర్ వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డులో ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలు పూడ్చి,ప్యాచ్ వర్క్ చేయించారు.ఏదైనా అత్యవసర సమయాల్లో రోడ్డు వెంట ప్రయాణం ప్రమాదకరంగా మారిందని,పొట్టిమర్రి తండా, చిన్నలక్ష్మాపూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం బీటీ రోడ్డుపై గుంతలు పూడ్చడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పార్వతి చిన్న నాయక్, నూతన పాలకవర్గం,వార్డు మెంబర్లు రమావత్ నరేష్ నాయక్ ,ఒర్సు రాములు ,దుబల సునీత నవీన్ రెడ్డి ,సరిత రమేష్ ,కొత్త ప్రశాంత్ రెడ్డి ,అంకిరెడ్డి కుమార్ ,మోత్కుపల్లి రవి ,బోళ్ల బాస్కర్,బొల్లా సురేష్,పులిగిళ్ల సురేశ్, నరిగే సత్యరావు,ఒర్సు ప్రశాంత్ ,పులిగిళ్ల ప్రవీణ్ ,బొల్లా ఉపేందర్ , గ్రామయువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


## పలుగుల మైసమ్మ తల్లిని దర్శించుకున్న సర్పంచ్

తుర్కపల్లి ,డిసెంబర్ 28 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోగల పలుగుల మైసమ్మ తల్లిని గంధ మల్ల సర్పంచ్ బొత్త రాములు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గంధ మల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుంట్ల ఇస్తారి ,గజం వంశీ పాల్గొన్నారు

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా చాడ



తుర్కపల్లి ,డిసెంబర్ 28 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కోనాపురం గ్రామ సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గుగులోతు ధూప్ సింగ్ నాయక్ , బానోతు విజయ బాబు నాయక్, ప్రధాన కార్యదర్శిగా సోమల వెంకటేశం, కార్యదర్శిగా పాంగల నవనీత బాలకృష్ణ, కోశాధికారిగా సోన్నాయిల రఘు, సహాయ కార్యదర్శిగా కర్రె మాధవి కరుణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు

## బంగారిగడ్డ గ్రామ సర్పంచ్ కి సన్మానం



చండూర్ రూరల్28డిసెంబర్,ప్రభాతవార్త:

చండూరు మండలంలోగల బంగారిగడ్డ గ్రామ నూతన సర్పంచ్ బోయపల్లి సునీత శీను లను ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనతో బద్దం వెంకట్ గౌడ్,గుండాల రమేష్లు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ డైరెక్టర్ బోయపల్లి రాములు,బంగారుగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ రవాణాలో వేగం పెంచండి

చండూరు, 28డిసెంబర్,ప్రభాతవార్త:



చౌక దుకాణాలకు చేరాల్సిన రేషన్ను సకాలంలో రవాణా చేయాలని,తదనుగుణంగా వేగ వంతంగా చేరాలని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ తెలిపారు.ఆదివారం చండూరులో ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి నుంచి ఆయా చౌక దుకాణాలకు జనవరి 1 లోపే రేషన్ చేరేలా తగు చర్యలు తీసుకోవాలని గిడ్డంగి భాద్యులకు సూచించారు.ఒక వేళ ఎవరైనా రేషన్ డీలర్ స్టాక్ పంపినపుడు,ఆ సరుకు దిగుమతి చేసుకోవడంలో ఏదైనా సాకులు చెప్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఖాయమని రఘునందన్ హెచ్చరించారు.

## సర్పంచ్ కొండ శ్రీనివాసులు కు ఘనంగా సన్మానం

చండూరు రూరల్,28డిసెంబర్,ప్రభాతవార్త:



ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన దుబ్బ కాల్వ సర్పంచ్ కొండ శ్రీనివాసు లును తాస్కాని గూడెం గ్రామానికి చెందిన అబ్బన బోయిన అంజయ్య యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అబ్బనబోయిన సత్తయ్య, అబ్బనబోయిన వెంకన్న,అబ్బన బోయిన శ్రీశైలం,వెంకన్న,శ్రీశైలం పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం..



చండూరు, 28డిసెంబర్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ గరాజీవ్ గాంధీ చౌరస్తావద్ద చండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కమిటీ,మండల కాంగ్రెస్పార్టీ కమిటీల ఆధ్వర్యంలో పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకోరిమి ఓంకారం.మున్సిపాలిటీ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్వతంత్రం తెచ్చిన పార్టీఅని,బడుగు బలహీన వర్గాల పార్టీ మన దేశానికి ఆణిముత్యం లాంటి ప్రధాన మంత్రులను అందించిన పార్టీ అని కొనియాడారు.మాజీ ప్రధాన మంత్రుల ను స్మరించుకుని వారి ఆశయాలకోసం అందరూ అంకితభావంతో పని చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు,ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు,పట్టణ కాంగ్రెస్ కమిటీ మహిళ అధ్యక్షురాలు కారింగు పల్లవి గౌడ్ ,కారింగు రామ్మూర్తి.పన్నాల లింగయ్య,పున్న ధర్మేందర్,బెల్లంకొండ శేఖర్,భీమనపల్లి శేఖర్,భూతరాజు దశరథ, అయితరాజు మల్లేష్,కల్లెట్ల మారయ్య,మాస కృష్ణ,కన్నెబోయిన నాగరాజు,దోమలపల్లి జంగయ్య,మారగోని శివ,అందిరక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి విరాళం

చండూరు, 28డిసెంబర్,ప్రభాతవార్త:

చండూరు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి



గౌడ సంఘం సీనియర్ నాయకులు బోయపల్లి రోశయ్య కుమారుడు బోయపల్లి హనుమంతు లలిత దంపతులు ఒక లక్ష 21116 పదహారు రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు కోడి గిరిబాబు,సముద్రాల వెంకన్న,రామస్వామి వెంకన్న,కారింగు రామ్మూర్తి, మోగుదాల దశరథగౌడ్ పాల్గొన్నారు.




## ముంపు గ్రామమైన చర్లగూడెం లో అభివృద్ధి పనులు



మర్రిగూడ డిసెంబర్ 28 ప్రభాతవా

మర్రిగూడ మండలంలోని చర్లగూడెం గ్రామంలో గ్రామాభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. గ్రామంలోని ప్రతి స్తంభానికి వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, బజార్ ప్రాంతంలో మట్టి పోయించే పనులు చేపట్టారు. దీంతో రాత్రి వేళల్లో వెలుతురు సమస్య తొలగిపోగా, బజార్ ప్రాంతం మరింత సౌకర్యవంతంగా మారనుంది. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల కోసం ఇలాంటి పనులు కొనసాగుతాయని సర్పంచ్ లపంగి నరసింహ తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి పనిచేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ పాల్గొని పనులను పరిశీలించారు. ఆయనతో పాటు వార్డ్ మెంబర్లు ఎరుకల నిరంజన్ గౌడ్, వల్లపు హైమభాస్కర్ గౌడ్లు పాల్గొని అభివృద్ధి పనులకు సహకారం అందించారు. అలాగే పలువురు గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొని పనులు సజావుగా సాగేలా సహాయపడ్డారు.

## నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయాలు

### “మన గ్రోమోర్ సెంటర్” ఫెర్టిలైజర్ లైసెన్స్ సస్పెన్షన్

మర్రిగూడ డిసెంబర్ 28ప్రభాతవా

నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయాలు జరిపినందుకు గాను మర్రిగూడ మండలంలోని “మన గ్రోమోర్ సెంటర్” ఫెర్టిలైజర్ డీలర్ లైసెన్స్ను తక్షణమే సస్పెండ్ చేస్తూ మునుగోడు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన “ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్” ద్వారా స్లాట్ బుక్ చేసుకోని రైతులకు నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయించినట్లు విచారణలో తేలినట్లు ఏ.డి.ఏ. జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీన సదరు డీలర్కు 19.98 మెట్రిక్ టన్నులు (444 బస్తాలు) యూరియా సరఫరా కాగా, వాటిని 25, 26 తేదీలలో స్లాట్ బుక్ చేయని రైతులకు అనధికారికంగా విక్రయించినట్లు గుర్తించినట్లు తెలిపారు. యూరియా కోసం ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతులు 27వ తేదీన ఎరువుల దుకాణానికి చేరుకోగా, స్టాక్ లేకపోవడంతో మండల కేంద్రంలో తీవ్ర గందరగోళం నెలకొన్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, “ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ – 1985” లోని క్లాజ్ 31 ప్రకారం సదరు డీలర్ ఫెర్టిలైజర్ లైసెన్స్ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలు అతిక్రమించే ఏ డీలర్పై అయినా కఠిన చర్యలు తప్పవని సహాయ సంచాలకులు బి. వేణుగోపాల్ హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చామా

చండూరు రూరల్,28డిసెంబర్,ప్రభాతవార్త:



తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ ఇటీవల మరణించారు. అతని కుటుంబ సభ్యులను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి తుమ్మలపల్లి గ్రామానికి వెళ్లి తుమ్మలపల్లి గ్రామ నూతన సర్పంచ్ బోయపల్లి రాజు,బోయపల్లి రమేష్లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి,తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్త బోయపల్లి రాములు,బంగారిగడ్డ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్,సుంకరి శివనారి,బోయపల్లి సైదులు,సాపిడి శ్రీను.తదితరులు ఉన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

### రాజేష్ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 28** కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలో కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై మర్డర్ మరియు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వారిని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్డేపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం రాజేష్ మృతి పట్ల నిరసన తెలుపుతున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీసులు పెట్టిన చిత్రహింసల వలన అన్యాయంగా చనిపోయాడని, ఈ విషయంలో రాజేష్ తల్లి మూడుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా పోలీసులు నేటికీ కేసు నమోదు చేయకుండా బాధిత దళిత కుటుంబం పట్ల వివక్షతను చూపెట్టారని వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కర్ల రాజేష్ ను ఏ ఫిర్యాదు లేకుండానే పోలీసులు ఐదు రోజులపాటు తమ కస్టడీలో తీసుకొని తీవ్రంగా చిత్రహింసల గురి చేయడం జరిగింది. చట్ట విరుద్ధమైన కస్టడీ, చట్ట విరుద్ధమైన చిత్రహింసలు, చట్టవిరుద్ధమైన వైద్యం వల్ల రాజేష్ ప్రాణాలు కోల్పోయాడని దీనికి పూర్తి బాధ్యత చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి,కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం, రెండు పోలీస్ స్టేషన్ల సిబ్బంది వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి లింగాల యాదయ్య మాట్లాడుతూ నవంబర్ 4 నుండి 10 వ తేదీ వరకు కస్టడీలో తీసుకొని తీవ్రమైన చిత్రహింసలకు గురి చేశారని చెప్పడానికి అనేక ఆధారాలు తమ వద్ద ఉన్నాయని దీనిపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అన్నారు. పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్న వివరాలన్ని శుద్ధ అబద్ధం అని అన్నారు.రాజేష్ ను నవంబర్ 9వ తేదీన అరెస్టు చేశారని ఎఫ్ ఐ ఆర్ లు చూపెట్టడం పూర్తిగా అబద్ధమని , నవంబర్ 4వ తేదీ నుండి రాజేష్ పోలీసుల కస్టడీలో ఉన్నాడని అందుకు సంబంధించి ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మాదిగ పెద్ద మెతరి లింగాల వేణు గోపాల్, నార్కట్ పల్లి మాజీ ఉప సర్పంచ్ సిరిపంగి స్వామి, నాయకులు లింగాల నాగరాజు, కోటయ్య,మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# 18వ పడి అయ్యప్ప స్వాములకు ఘన సత్కారం

**కట్టంగూర్,డిసెంబర్ 28, ప్రభాతవార్త,**



అత్యంత మహిమాన్వితమైన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి వారి దీక్ష 18 పర్యాయాలు పూర్తి చేసుకోవడం పూర్వజన్మ సుకృతమని కట్టంగూర్ సాయి మణికంఠ దేవాలయ గురుస్వామి పూల గురుస్వామి అన్నారు. అయ్యప్ప స్వామి మండల పూజ ను పురస్కరించుకొని శనివారం రాత్రి మండల కేంద్రంలోని సాయి మణికంఠ ఆలయంలో ఈఏడాది 18 పడులు పూర్తి చేసుకుని శబరిమల యాత్రకు సిద్ధమైన ఆలయ స్థలదాత గుడిపాటి రామ లింగయ్య గురుస్వామి, శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి పెందోట సోము, పోలిశెట్టి భద్రాద్రి రాములు గురుస్వాములను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా స్వాముల కు దండాన్ని, అభినందన పత్రాన్ని అందించడంతో పాటు పుష్పాభిషేకం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అయ్యప్ప దీక్షాపరులు భక్తులు వారికి పాదాభివందనం చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి పెందోట సోము మాట్లాడుతూ తాము గత 18 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామివారి దీక్షను స్వీకరిస్తూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తున్నామ న్నారు. పూజలకే పరిమితం కాకుండా హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థను స్థాపించి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము స్థానికంగా సేవా కార్యక్రమా లు చేపట్టడంతో పాటు పవిత్ర క్షేత్రమైన శబరిమలలో సైతం పలు సేవా కార్యక్రమాలను చేపట్టామని, అంతేకాకుండా శబరిమలలో తెలుగు భక్తుల సౌకర్యాల కల్పన కోసం కేరళ ప్రభుత్వానికి పలు సూచనలు చేస్తూ అనేక వసతుల కల్పనకు దోహద పడినట్లు చెప్పారు. కట్టంగూర్ లోని అయ్యప్ప దేవాలయం దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చెందుతూ విశేష క్షేత్రంగా వెలుగొందుతుందన్నారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం తాము కూడా పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొట్టారు సత్యనారాయణ శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గాదగోని వెంకన్న గురుస్వామి, శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ అధ్యక్షులు బజ్జూరి యాదయ్య, ఆర్థిక కార్యదర్శి పొట్ట బత్తుల కృష్ణమూర్తి, శివాంజనేయ దేవాలయ గురుస్వామి బాబు స్వామి, కట్టంగూర్ లయన్స్ కింగ్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, పలువురు అయ్యప్ప గురు స్వాములు, పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవం

**చిట్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుకు చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ మేడిశెట్టి ఉమాశంకర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మరగొని ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఇబ్రహీం, బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా శేఖర్, గంగాపురం గణేష్, రెముడాల మధు, జిట్ట స్వామి తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్

**కట్టంగూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త,** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కట్టంగూరులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పేదల కొరకు పనిచేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, కట్టంగూర్ మాజీ సర్పంచులు దోమల శ్రీశైలం, గద్దపాటి దానయ్య, మండల సర్పంచులు కుంభం అనిల్ రెడ్డి, గుల్లి నరేష్, మాద మమత సైదులు, మార్కెట్ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కట్టంగూర్ ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీలు చింత వెంకట్ నర్సు, ఐతగోని నర్సింహ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కొంపల్లి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజారత్నం, గోషిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, ఆకుల కృష్ణ, బుచ్చుల వెంకన్న గౌడ్, శ్రీ సాయి మణికంఠ దేవాలయం అధ్యక్షులు గాదగోని వెంకన్న గౌడ్, కోమటి దశరథ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోగుల చంద్రయ్య గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, బొమ్మగోని మహేష్, ముషం ఉమేష్ , పబ్బు శివ, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాపుగంటి నరేష్ , యువజన కాంగ్రెస్ నాయకులు మేడి విజయ్, అయితగోని మల్లికార్జున్ గౌడ్, బొడ్డుపల్లి రమేష్, మద్దెల గణేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎనలేనిది

### టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నరసింహ



**కట్టంగూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త,** దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎనలేనిదని టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచం లోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ అని, అనేక మంది మహనీయుల సంకల్పంతో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈకార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, సీనియర్ నాయకులు డాక్టర్ శేరి ఛత్రపతి, కట్టంగూర్ సర్పంచ్ ముక్కముల శ్యామల శేఖర్, బోల్లేపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డి, చెర్వు అన్నారం సర్పంచ్ చిలుముల సైదులు, ఐటీపాముల ఉప సర్పంచ్ గోపగోని జానయ్య, డీసీసీ జిల్లా కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, నర్సింగ్ దుర్గయ్య గౌడ్, చేగోని సాయిలు, రేఖల శ్రీను, నిమ్మల సత్య నారాయణ, చెరుకు యాదయ్య, కొమ్మనబోయిన శంకర్, మహిళా జిల్లా ఉపాధ్యకురాలు బొడ్డుపల్లి జానకమ్మ, మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మేడి ఈశ్వరమ్మ, దొరెపల్లి పద్మ, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, పులకరం శ్రీను, ఏకుల సుజాత సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు యర్కల లక్ష్మీనారాయణ గౌడ్, యర్కల సత్తయ్య, కక్కిరేణి సైదులు, చెరుకు రామన్న, మేడి విజయ్, ఉట్కూరి నగేష్, శ్రీను, మునుగోటి వెంకన్న, మేడి నాగరాజు, గజ్జి సాయి, అంతటి శ్రీకాంత్, శివ, బండారు ఆనంద్, చింత గిరి, రాజశేఖర్, నర్సింగ్ సంతోష్, విజయ్, సాయి, చెరుకు సునిల్, మధు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూడాలి

### రాష్ట్ర కమిషనర్ను కలిసిన ఆర్యవైశ్యులు




**నార్కెట్పల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త** ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూసే వాచ్ డాగ్ లా సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవా సమితి కార్యకర్తలు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం నార్కట్పల్లి వివేరా హోటల్ వద్ద తెలంగా ణ రాష్ట్ర సమాచార కమీషనర్ దేశాల భూపాల్ ను మండల ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు అయ్యేలా సమాచార కార్యకర్తలు వాచ్ డాగ్ లా పని చేసి ప్రభుత్వ పథకాల అమలు ను పర్యవేక్షించి, ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా చూసి అక్రమాలను బయట పేట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ ,కోశాధికారి బండారు శ్రీనివాస్, కార్యదర్శి కందగట్ల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బండారు రమేష్ సమాచార కార్యకర్తలు,అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



### బాల్యం అమూల్యమైనది

### లండన్ సోలిహుల్ కౌన్సిలర్ శేషేంద్ర శేషు భట్టర్

### స్టేట్ టీచర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుశ్రీనివాసరాథోడ్

**నల్గొండ టౌన్ డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలోని ఎస్ వి హై స్కూల్ పాఠశాలలో చదివిన 1996 97 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించబడినది. 10వ తరగతి విద్యార్థులు దాదాపు 30 మంది వివిధ రంగాలలో వివిధ దేశాల్లో స్థిరపడిన వాళ్లందరూ ఒక దగ్గరికి చేరి బాల్య స్మృతులను నెమరు వేసుకొని 28 సంవత్సరాల తర్వాత మొదటి సారిగా కలుసుకోవడం అందరిని కూడా అద్భుత ఆశ్చర్య ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమానికి ఒకప్పుడు భారతదేశాన్ని దాదాపు 200 సంవత్సరాల పాటు పరిపాలించిన బ్రిటిష్ దేశంలోని సోలెహుల్ మెట్రోపాలిటన్ సిటీ బ్యూరోపాలిస్తున్న కౌన్సిలర్ శేషేంద్ర భట్టాచార్య పాల్గొని మాట్లాడుతూ.. అదేవిధంగా పూర్వ విద్యార్థి శ్రీనివాస్ రాథోడ్ స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. బాల్యం మరుపురానిదని అమూల్యమైనదని తిరిగి రానిదని దాన్ని కల్మషం లేని పిల్లలకు అదేవిధంగా అందించడంలోనే మహా అద్భుతం ఉంటుందని అప్పుడే వారు మానసికంగా, శారీరకంగా ఎదిగి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రుల తమ కోరికలను తమ పిల్లలతో భర్తీ చేయాలను కోవడం కోరుకోవడం తప్పు అవుతుందని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన భూదాన్ పోచంపల్లి మండల జడ్పిటిసి కరుణాకర్ రెడ్డి, సిబిఐటి మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ యాదగిరి, మిర్యాలగూడ పట్టణంలోని గ్రీన్ హుడ్ పబ్లిక్ కరస్పాండెంట్ చంద్రకళ, సాఫ్ట్వేర్ ఎథిక్ రిస్క్ మేనేజర్ విజయ్ చంద్ర రెడ్డి, హెచ్డిఎఫ్సి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పండిత్, సత్తిరెడ్డి, దుర్గేష్, జి సునీత, లక్ష్మీ, శిల్ప సౌజన్య, పద్మజ మంచుకొండ, ఎన్ సునీత, అంజలి, కవిత, కళ్యాణి తదితరులు పాల్గొని వారి అనుభూతులను పంచుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో స్నేహితులు బ్యాచ్ మెంట్ కీ.శే. కేశవులు, కీర్తిశేషులు జగదీష్, మా విద్యా ప్రదాత, నల్గొండ జల సాధన సమితి అధ్యక్షులు కొండకింది చిన్న వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ గీతాపన, తెలంగాణ రాష్ట్ర గ్నేయతో ప్రారంభించి అధ్యంతం ఆటపాటలతో కొనసాగడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరం కలిసి పూర్వ విద్యార్థుల నిధిని ఏర్పాటు చేసుకొని విద్యాపరంగా అవసరమైన వారికి సహాయం నిర్ణయించడం జరిగింది.

# పిల్లి రామరాజు పై దాడి అమానుషం

### గొడుగు శ్రీను



**చింతపల్లి డిశంబరు 28 ప్రభాత వార్త :** ఒకే పార్టీలో ఉంటూ తోటి నాయ కుడిపై భౌతిక దాడులకు దిగడం హేమనియమైన చర్య అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీను అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిని వెంటనే బిజెపి పార్టీ జిల్లా అధ్యక్ష పదవి నుండి పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నరు. హిందూ బిసి లపై అగ్రకులాల నాయకులు దాడులు చేస్తున్నారని, బిసి ల ఎదుగుదల చూసి ఓర్వలేక, బిసి లు ఎదిగితే అగ్రకులాల ఆధిపత్యం చెల్లదని, రెడ్ల ఆటలు సాగవని అందుకే హిందూ బిసి లపై ఈ దాడులు చేస్తున్నారన్నారు. వర్షిత్ రెడ్డి హిందూ బిసి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పిల్లి రామ రాజు ఎదుగుదలను సహించలేకనే ఆయనపై అగ్రవర్ణ నాయకులు దాడికి పాల్పడినారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలలో చైతన్యం వచ్చిందని, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానలలో బీసీలు, ఎస్సీలకు చెందిన నాయకులు పోటి చేసి అగ్రవర్ణ నాయకులపై గెలుపొందారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 42 రిజర్వేషన్ లు అమలు చేయకుండా బీసీలను మోసం చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు మైనారిటిలు ఏకమై అగ్రవర్ణాల నాయకులను ఓడించా లన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎనభై ఏళ్ల నుంచి రాష్ట్రం లో అగ్రవర్ణాల వారే పరిపాలన చేస్తున్నారని, రాబోయే ఎన్నికలలో అగ్రవర్ణ నాయకులను ఓడించి బి సి లు అధికారాన్ని చేపట్టాలని అన్నారు. బహుజన వర్గాలపై జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా బహుజన వర్గాల నాయకులు ఏకం కావాలన్నారు..

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

### ఎమ్మెల్యే .వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాత వార్త డిసెంబర్ 28** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు జెండా ఆవిష్కరణ కార్య క్రమంలో పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ..నిరు పేదలకు బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాలు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.. ఈ దేశానకి నాడైనా నేడైనా కాంగ్రెస్ పార్టీనే శ్రీరామ రక్ష.. ఈ దేశానికి రాహుల్ గాంధీ ని ప్రధాని చేసి దేశాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాంఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ నకిరేకల్ మండల అధ్యక్షులు ఏసు పాదం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి కల్లుగీత పారిశ్రామిక నకిరేకల్ మండల అధ్యక్షులు. వెంకన్న గౌడ్. కౌన్సిలర్లు. గాజుల సుకన్య శ్రీనివాస్.గడ్డం స్వామి. శ్రీనివాస్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కు వార్డు సభ్యురాలి రాజీనామా

### ఉపసర్పంచ్ పదవి ఇస్తామని ఇవ్వకపోవడంతో మనస్థాపం..

**కట్టంగూర్,డిసెంబర్ 28, ప్రభాతవార్త,** బిఆర్ఎస్ పార్టీలో తమ పట్ల వివక్ష చూపిస్తున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీకి చెందిన తొమ్మిదో వార్డు సభ్యురాలు చిక్కుల్ల శివాణీ లింగస్వామి ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ఒప్పందంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి ఉపసర్పంచి ఇచ్చే ఖరారని, కానీ వార్డు సభ్యురాలిగా గెలిచినాక ఉప సర్పంచ్ పదవి ఇచ్చేందుకు కొంతమంది బిఆర్ఎస్ నాయకులకు తమ కులం అడ్డు వచ్చిందని ఆరోపించారు. అహర్నిశలు తాము పార్టీ అభివృద్ధి కొరకు అంకితభావంతో పనిచేసినా, తమకు బిఆర్ఎస్ నేతల తీరు ఎంతో మనస్థాపాన్ని కలిగించిందని, దీంతో తాము బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వీరితో పాటు హై స్కూల్ స్టంటర్స్ కు చెందిన పలువురు యూత్ నాయకులు బిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. చిక్కుల శివానితోపాటు రాజీనామా చేసిన వారిలో చిక్కుల లింగస్వామి, గట్టిగొర్ల మధు, గట్టిగొర్ల సతీష్, గట్టిగొర్ల మల్లేష్, పొలగోని నరేష్, మాధగోని కిరణ్ గౌడ్, పొలగోని శంకర్, జూలూరు వెంకటేష్, కట్టంగూర్ శివ, బొడ్డుపల్లి రాజు, పొడిచేటి ఉపేందర్, కారింగు శ్రీకాంత్, జూలూరు ప్రవీణ్, సుంకరబోయిన శివ, చిక్కుల నరేష్ , అవిసెట్టి శ్రీశైలం, చిక్కుల సైదులు, చిక్కుల మల్లికార్జున్, గట్టిగొర్ల సురేష్, గుండు సందీప్, జూలూరి ఉదయ్, గట్టిగొర్ల లింగయ్య, అంజయ్య, గట్టిగొర్ల నరసింహ, వీరమల్ల మల్లికా ర్జున్, చింతల శివ, చెరుకు చందు, గాధగోని శివాని, భాషబోయిన వేణు, భాష బోయిన శంకర్ తదితరులు ఉన్నారు.






# రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**చింతపల్లి డిసెంబరు 28 ప్రభాత వార్త :**



మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల డీలర్లు కొక్కొండ్ల నారాయణ, మహ్మద్ నఫీసా సలీమ్,పొట్టుముతు గోవర్ధన్,పున్ రెడ్డి అశోక్ రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ముద్దం వెంకటయ్య,చెట్టిమల్ల గోవర్ధన్,బొడ్డు యాదగిరి, రేణుకుంట్ల వజ్రమ్మ వెంకటయ్య,పొగాకు ఈశ్వరప్ప ఆదిమూలం మహేష్,వూరే సత్యనారాయణ, రామావత్ కేశ్యానాయక్ ,వడ్త్య హనుమా నాయక్, పొట్టుముత్తు గోవర్ధన్, కాసారపు మమత రమేష్, దెంది సరిత శేఖర్ రెడ్డి,తోకల లింగయ్య, పుప్పాల శ్రీనివాస్, ఉజ్జిని లక్ష్మణ్ రావు,షేక్ జహంగీర్, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, జంగిటి కృష్ణ, మేకల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన కవి గింజల నర్సింహారెడ్డి

### డా. నామోజు బాలాచారి కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమీ



నకిరేకల్ .ప్రభాతవార్త. డిసెంబర్ 28 ఆరుదశాబ్దాలుగా కవిత్వం రాస్తూ తెలుగు సాహితీరంగంలో ప్రౌఢ కవిత్వానికి పర్యాయపదంగా నిలిచిన మహోన్నత కవి, అరుదైన కవి గింజల నర్సింహారెడ్డి అని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు.ఈ రోజు తెలంగాణ సాహిత్య అకాడమీ,ఉనికి సాంస్కృతిక వేది కసంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగి నగింజల నర్సింహారెడ్డి ఒకరోజు సాహిత్య సమాలోచన కార్యమానికి ముఖ్యఅతిథిగా హాజరై డా.బాలాచారి మాట్లాడారు. వచన కవిత్వంతోపాటు ప్రౌఢ ఛందోపద్య కవిత్వాన్ని వెలువరించి నల్లగొండజిల్లా సారస్వత వారసత్వాన్ని నిలబెట్టిన మహనీయుడగా గింజలనర్సింహారెడ్డి సమాజానికి గుర్తుంటారని నామాచారి అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొ న్నప్రసిద్ధ సాహిత్య చరిత్రకారులు డా.సుంకిరెడ్డి మాట్లాడుతూ గింజల నర్సింహారెడ్డి గొప్పకవిగానే కాకుండా మంచి విమర్శకుడని అన్నారు. సభకు కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాద య్యఅధ్యక్షత వహించగా పుర ప్రముఖులు పూజర్ల శంభయ్య,కందాళ పాపిరెడ్డి,డా.సంగనభట్ల నర్సయ్య,కదిరె కృష్ణ,డా.పగడాల నాగేందర్,చిక్కు చంద్రమోళి, నంద్యాల హరీందర్,పూజర్ల ఉత్తర,ఎం.వెంకట్, కడియం సోమయ్య, డా.హసేన,కుకుడాలగోవర్ధన్,రాంరెడ్డి,అంబటి వెంకన్న, డా.సాగర్ల సత్తయ్య,తుల శ్రీను,బండారు శంకర్,బైరెడ్డి కృష్ణారెడ్డి,ముక్కామల జానకిరాం,సాహిత్యాభిమానులు,విద్యార్థులు పాల్గొన్నారు.నాల్గు సెషన్లుగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు, పరిశోధకులు గింజల నర్సింహారెడ్డి సాహిత్యంపై పత్రసమర్పణ చేశారు.



# గొర్రెల,మేకలకు ఉచిత నట్టల మందు పంపిణీ

గుండాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని తురకల షాపురం, వంగాల గ్రామాల్లో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో 7239 గొర్రెలు, మేకలకు నట్టల మందును ఉచితంగా త్రాగిపించడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తురకల షాపురం గ్రామ సర్పంచి కూనగళ్ల లిల్లీ గణేష్, వంగాల గ్రామ సర్పంచి చిప్పలపల్లి యాదమ్మనర్సయ్య, ఉప సర్పంచులు పురుగుల సరితమచ్చగిరి, జటంగి నాగరాజు, వార్డు సభ్యులు ఉప్పుల మచ్చ గిరి ,పొన్నగానియాదగిరి గోపాల మిత్రులు, వంగూరి గోవింద్, పాలడుగు కిష్టయ్య, సాయిని నరేష్ తోపాటు గొర్రెల కాపరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ, నట్టల వ్యాధుల వల్ల పశువులకు కలిగే నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తున్నదని, గొర్రెల,మేకల ఆరోగ్యం మెరుగుపడితే కాపరుల



ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు. జీవాలకాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పరిశుభ్రత పచ్చదనం అందరి బాధ్యత

బీబీనగర్, డిసెంబర్ 28 ప్రభాత వార్త

:పరిశుభ్రత, పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవపురం గ్రామంలో గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పచ్చదనం పరిశుభ్రత మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. కార్యక్రమం చేపట్టిన యువకులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రతివారం గుడి, బడి, పార్కులను శుభ్రపరిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డు సభ్యులు తూర్పునూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్,రక్తనీ పూర్ణిమ కుమార్, కొమ్ము మంగమ్మ నాయకులు రక్తం కృష్ణ, అంబటి చంద్రయ్య, రక్తని మల్లేష్, కొమ్ము కృష్ణ, సిద్ధగోని యాదగిరి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుయ్య బస్వయ్య, సిద్ధగోని పాండు, కొర్ని



పాండు, గొలనకొండ నవీన్, రక్తని ఆంజనేయులు, మధు, రాజు, రవితేజ, మణికంఠ, మహేందర్, రాము, రాములు, దుర్గ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

అడ్డగూడూరు, డిసెంబర్ 28 ప్రభాత వార్త:



కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మానాయికుంట గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ సర్పంచ్ దేశబోయిన నాగయ్య విజయోత్సవ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తను పార్టీ గౌరవిస్తుందన్నారు. గ్రామాభివృద్ధికి సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ముందుగా పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ సర్పంచ్ పూజారి వనజ సైదులను, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, వార్డు సభ్యులను ఆయన సన్మానించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ మహేంద్రనాథ్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీరాముల అయోధ్య పూలపెల్లి జనార్దన్ రెడ్డి, కడారి సైదులు, నాగులపల్లి దేవగిరి, లింగాల అశోక్, మేకల జగన్, కుకునూరు వెంకటరెడ్డి, బాబుమహాజన్, గుడెపు పరమేష్, చిత్తలూరి నరేష్, సర్పంచులు పాశం విష్ణువర్ధన్ రావు, చుక్క బాబు, మందుల రేణుక కిరణ్, ఉప్పసర్పంచ్ కడారి లింగమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ



భువనగిరి రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

:భువనగిరి పట్టణంలో విపరీతమైన చలి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు కాలనీల పేద ప్రజలకు ఆదివారం నవోదయ సోషల్ ఆర్గనైజేషన్ సొసైటీ రూపస్ పాస్టర్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీసీసీ ప్రధాన కార్యదర్శి,కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడానికి మానవతావాదులు సేవా భావంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, రాచమల్ల రమేష్ ,బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అడ్డగూడూరు, డిసెంబర్ 28 ప్రభాత వార్త:

మండలంలోని కోటమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 26 సంవత్సరాల అనంతరం ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను పూలు చల్లుతూ ఘనంగా స్వాగతించి, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థుల విజయాల్లో గురువుల పాత్ర అమూల్యమని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల అనుబంధాన్ని మరింత బలపరిచిందని పాల్గొన్న వారు తెలిపారు.






## పలువురు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



అడ్డగూడూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు ధర్మారం గ్రామాల్లో జరిగిన పరామర్శ కార్యక్రమాల్లో ఆదివారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి భర్త దుర్గయ్య కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ధర్మారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జక్కుల యాదగిరి మాతృమూర్తి మరియమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కప్పల సింగరయ్య ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీరాముల అయోధ్య, జనార్దన్ రెడ్డి, మేకల జగన్, లింగాల అశోక్, శీలం దావీద్, బాబుమహాజన్, పరమేష్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ఘన సన్మానం



బీబీనగర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం అద్యక్షులు ఆకుల రవిందర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా, బీబీనగర్ గ్రామపంచాయితి ఎన్నికలలో విజయం సాధించిన మున్నురు కావు వార్డు సబ్యులతో పాటు కాంగ్రేస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి ౹ రవిందర్, కాసుల వరలక్ష్మి ౹ మహేష్ గౌడ్, ఆకుల దివ్య మేగోటి, పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ .మోయిన్ పుషగుచ్చాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరసింగ్ రావు, సుక్క సుదర్శన్, పెంచికల శ్రీనివాస్, కటికం నరసింహ్మా, ఆవుల నరసింహ్మా, ఇప్ప రమేశ్, పెంచికల వెంకటేశ్, ఆకుల సదానంద్, ఆవుల జానకిరామ్, ఆవుల రాజారామ్, ఆవుల జగన్, ఉప్పలంచి బలరాజు, ఉప్పలంచి పోషయ్య, ఉపాలంచి రాము ,బరిశెట్టి మాహేందర్, ఆవుల కృష్ణ ,అకుల సత్యానారయణ, అకుల రమేశ్, ఆకుల రఘు, బీరం దశరథ, పెంచికల నాగరాజు, ఉప్పలంచి నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు

# ఆచారి ఆశయాలు యువతకు స్పూర్తి దాయకం కావాలి

**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**మిర్యాలగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

తెలంగాణ తొలి దశ ఉద్యమ కారుడు దివంగత మదనా చారి (ఆచారి) ఆశయాలు యువతకు స్పూర్తి దాయకం కావాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోనిమినీ రవీంద్రభారతి కళా వేదికలో అన్నభీమోజు మదనాచారి పేరుతో ముద్రించిన పుస్తకాన్ని మాజీ స్పీకర్, బీ ఆర్ ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనా చారితో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. దేశ సైనికుడిగా ఎంపికై తెలంగాణ ఉద్యమ నేతగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా క్రమశిక్షణతో విశేష సేవలు అందించిన ఆచారి చిరస్మరనీయుడు అన్నారు. నమ్మిన కార్యకర్తలు సిద్ధాంతం స్నేహం కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన నాయకుడు ఆచారి అని కొనియాడారు. ఆచారి సేవలు, ఆశయాలు త్యాగ నిరతిని పుస్తక రూపంలో ముద్రించిన వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి అధ్యక్షతన జరిగికార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ లు యం.సి కోటిరెడ్డి, కేతావత్ శంకర్



నాయక్, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, కవి రచయిత జూలూరి గౌరీ శంకర్, మాజీ జడ్పీ చైర్మన్ సి.డి రవి కుమార్, యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, పుస్తక రచయిత తాటికొండ సురేష్, నూకల వేణుగోపాల్ రెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి,బంటుసైదులు, సాధినేని శ్రీనివాస్, యడవల్లి శ్రీనివాస్ రెడ్డి, జితేంద్ర చారి, సోమశేఖర్, ఈశ్వర చారి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్పంచులకు అభినందన సమావేశం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:**

గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించనున్న, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సోమవారం అనుముల మండల కార్యాలయంలో అభినందన సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క సర్పంచ్ అభినందన సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా సంఘం గది నిర్మాణానికి సంబంధించిన తీర్మాన కాపీని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

## నూతన లాప్రోస్కోపి మెషిన్ ను ప్రారంభించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:**



హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డులోనీ నిర్మల హాస్పిటల్ లో డాక్టర్ పానుగోతు రవి నాయక్ సారథ్యంలో నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన నూతన లాప్రోస్కోపి మెషిన్ నీ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కోడుమూరు వెంకటరెడ్డి, బుసిరెడ్డి మట్టా రెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**మాడుగులపల్లి, డిసెంబర్ 28ప్రభాతవార్త**



మాడ్గులపల్లి నుంచి మామిడాల స్టేజి వరకు డబుల్ రోడ్డును,ఆగామోత్కూర్ పాలేరు వాగుపై అసంపూర్తిగా మిగిలి పోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని, రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, సిపియం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. డబుల్ రోడ్డు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారని,ఆగామోత్కూర్ గ్రామ పాలేరు వాగుపైన నిర్మాణం చివరి దశలో ఉన్న బ్రిడ్జిని పూర్తి చేయకపోవడం వలన వర్షాకాలం రోడ్డు దాటేందుకు రైతులు,గీత కార్మికులు,విద్యార్థులు,మహిళలు ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.కావున రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన సిపియం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను, బంటు నాగరాజు తదితరులున్నారు.

## సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలనీ మంత్రికి వినతిపత్రం అందచేత

**మాడుగులపల్లి, డిసెంబర్ 28ప్రభాతవార్త**

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న, నామ్ ఎక్స్ ప్రెస్ వే లిమిట్, మాడుగుపల్లి టోల్ ప్లాజా యాజమాన్యం, రహదారి కీ ఇరు వైపుల వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడం, మాడుగుపల్లి సెంటర్ లో సర్వీస్ రోడ్డ ఏర్పాటు చేయాలనీ, ఎన్ని సార్లు విన్నవించిన యాజమాన్యం పెడచేవిన పెట్టడం తో, గ్రామంలో రహదారిపై సెంటర్ వద్ద,ఈ మధ్య కాలంలోనే దాదాపు 8 మంది రోడ్డు ప్రమాదం తో మృతి చెందినట్లు,గ్రామానికి చెందిన, కొండా నాగరాజు, మృతి చెందడం,మాడుగులపల్లి జీ పి బిల్ కలెక్టర్ తీవ్ర గాయల తో ఆసుపత్రిలో చేరడం తో,గ్రామంలో విషాద ఛాయాలు నెలకొనడంతో, ఇకనైనా మాడుగులపల్లి లో సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని, బస్ స్టాండ్ కూడలి వద్ద మహిళల కోసం టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీ వినతిపత్రం అందచేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మేడి విజయ్ కుమార్.

## లౌకికవాదం ప్రజాస్వామ్య స్పూర్తి కాంగ్రెస్ లక్షం



**మిర్యాలగూడ, డిసెంబర్ 28. ప్రభాతవార్త:.**

భారతదేశ స్వాతంత్ర్య సము పార్జనలో ముందుండి నాయకత్వం వహించిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ దేశ లౌకికవాదం, ప్రజాస్వామ్య స్ఫూర్తి లక్ష ్యంగా పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానంతో సమ సమాజ స్థాపనే ధ్యేయంగా ప్రజల సంక్షేమం కొరకు పనిచేస్తుందన్నారు. దేశ సమైక్యత సమగ్రత కొరకు ప్రాణ త్యాగాలు చేసిన ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు ప్రజాపాలన చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష ్యంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య పగిడి రామలింగ యాదవ్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, రెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తల కొప్పుల సైదులు,25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, నాయకులు కంచుగట్ల లింగయ్య యాదవ్, బొంగరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ



వార్త

## ఘనంగా రవీందర్ సార్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మిర్యాలగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణంలోని కే ఎన్ ఎం డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ పందిరి రవీందర్ సార్ శిష్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మిర్యాలగూడలో ఘనంగా జరిగింది. కామర్స్ అధ్యాపకులుగా వేలాది మంది విద్యార్థులను రవీందర్ సార్ ఉత్తములుగా తీర్చి దిద్దారు. సార్ శిష్యులు రాష్ట్ర, దేశ స్థాయిలోనే కాకుండా విదేశాల్లో ఉన్నత స్థాయిలో కొలువు తీరి ఉన్నారు. తనవద్ద చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం ఆనందలహరి పేరుతో ఒక్క చోట చేరి రవీందర్ సార్, శ్రీదేవి దంపతులపై పూలుచల్లి ఘన స్వాగతం పలికి ఆత్మీయ సన్మానం చేశారు. టీ ఎన్ ఆర్ గార్డెన్ లో జరిగిన ఈ అపూర్వ సమ్మేళనంలో 1984 నుంచి 2019 వరకు చదివిన వందలాది మంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా



**మిర్యాలగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన క్యాలెండర్ ని ఆదివారం ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ చేతులమీదుగా ఆవిష్కరించి మాట్లాడారు. పద్మశాలి కులస్తులు ఐక్యతతో అభివృద్ధి సాదించాలని, సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ స హకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**మాడుగులపల్లి,డిసెంబర్ 28ప్రభాత వార్త**

అద్దంకి, నార్కట్ పల్లి రహదారిపై, మాడుగులపల్లి మండల కేంద్రంలోని సెంటర్ నందు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండా నాగరాజు( బన్నీ) కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 2,00,000 రెండు లక్ష ల రూపాయలను తక్షణ సహాయం కింద అందచేశారు. పిల్లల చదువులకు, వారికి అండగా ఉంటామని ఓదార్చారు. వారి వెంట, పాశం రామ్ రెడ్డి, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, పుల్లెంల సైదులు, సర్పంచ్ ఆరూరి నరేష్ , జాక్ రమేష్, ఎరుకల వెంకన్న, వడ్డే సైదిరెడ్డి, జానయ్య, ప్రభాకర్ రెడ్డి, తదితరులున్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు

**గరిడేపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని గరిడేపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆదివారం నిర్వహించిన మండల విలేకరుల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొండా సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లావుల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు మాట్లాడుతూ మండలంలో అర్హులైన విలేకరులైన అందరికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మండల స్థాయిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరూ పారదర్శకంగా పనిచేయాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గరిడేపల్లి మండలంలో రిజిస్టర్ అయిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా తనను ఆరవసారి ఎన్నుకోవడం పట్ల తోటి జర్నలిస్టుల మిత్రులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకుల తో సమన్వయంగా పనిచేస్తూ జర్నలిస్టుల అభివృద్ధికి తోడ్పడతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. నైతిక విలువలకు ప్రాధాన్యత నిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి వాటిని



పరిష్కరించేందుకు స్థానిక జర్నలిస్టుల మిత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన జర్నలిస్టులందరూ ప్రజల సమస్యల పట్ల స్పందించి పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని కోరారు. తనని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ జర్నలిస్టులు ముచ్చర్ల గోపాలకృష్ణ (జీకే) వార్త, మేకపోతుల వెంకటేశ్వర్లు గౌడ్ (సాక్షి), తాటికొండ లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ), కుక్కడపు గురవయ్య గౌడ్ (ఆంధ్రప్రభ), చాగంటి వీరయ్య (ఆంధ్రజ్యోతి), కొలిపాక జగదీష్ (వెలుగు), ఎల్లావుల వెంకటేష్ (నవతెలంగాణ), సంద్ర శివ (దిశ), వల్లప దాసు జోష్ (ప్రజా పక్షం), మేకపోతుల శేఖర్ గౌడ్ (క్యూ న్యూస్), కుర్ర గోపి (ప్రజా జ్యోతి) తదితరులు పాల్గొన్నారు.




## దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :



బ్రిటిష్ వారితో పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అని పలువు రు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం కాంగ్రె స్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కొని పార్టీ వ్యవస్థాపకుడు ఏవో హ్యూమ్ చిత్రపటాని కి పూలమాలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ స్వాతంత్ర అనంతరం అధికారంలోకి వచ్చి సెక్యులర్ విధాన ముతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పార్టీ ఆశయాలను లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పార్టీ అనుబంధ సంఘాల నాయకులను ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లికార్జునరావు, సాముల శివారెడ్డి ఎస్.కె మన్సూర్ అలీ, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, అజీజ్ పాషా, గొట్టె రామయ్య, అట్లూరి హరిబాబు, అబ్దుల్ మజీద్, భాస్కరుని రామారావు, గెల్లి రవి,ఉప్పల వెంకటేశ్వ ర్లు, ముషం సత్యనారాయ ణ, పల్లపు వెంకటేశ్వర్లు, మేళ్లచెరువు ముక్కంటి, కొలిపిడి యోహాన్, బొడ్డు గోవిందరావు బెల్లంకొండ శ్రీను, ఎర్రం శెట్టి పిచ్చయ్య, చిట్యాల అమర్నాథ్ రెడ్డి,బెల్లంకొండ వెంకట్ నారాయణ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ సేవలతోనే ప్రభుత్వ ఉద్యోగికి గుర్తింపు

డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

**నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త** ఉత్తమ సేవలతోనే ప్రభుత్వ ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని కోదాడ డీఎస్ పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ఎడ్



ఫంక్షన్ హాల్ లో ఈనెల 31న పదవీ విరమణ పొందనున్న నేరేడుచర్ల ఏఎస్ఐ రాములు నాయక్ సన్మాన సభ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ప్రభుత్వ ఉద్యోగంగా విధులు నిర్వహించే సమయంలో ప్రజలకు సేవ చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పుడే వారి పేరు ప్రజల లో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు, రాములు నాయక్ పోలీస్ శాఖలో 41 సంవత్సరాలుగా విదులు నిర్వహిస్తూ ఏ చిన్న పొరపాటు చేయకుండా అనేక పోలీస్ స్టేషన్లలో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు ఆయన పదవీ విరమణ పొందడం బాధగా అనిపిస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. అనంతరం ఆయనను తోటి సిబ్బంది, ఇతర పోలీస్ స్టేషన్ లసిబ్బది, కుటుంబ సభ్యులు శాలవాలతో, పూలమాలతో సత్కరించారు. కార్య క్రమంలో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి ఎస్ ఐలు రవిందర్, కోటేశ్, నరేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, రాములునాయక్ కుటుంబ సభ్యులు వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది ఉన్నారు.

## వైశ్య లైమ్ లైట్ అవార్డు అందుకున్న వీరవెల్లి శ్రీలత

నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త

వైశ్య లైన్ లైట్ అవార్డుకు ఎంపికైన నేరేడుచర్లకు చెందిన వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు జయ వాడ అట్రా లాక్స్ కన్వెన్షన్ లో జరిగిన ఒక కార్య క్రమంలో జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ తాతయ్య తో కలిసి దేవకి వాసుదేవరావు చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు, సమాజ



సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారని అలాంటి ఆర్యవైశ్య మహిళలు ఎన్నో రంగాల లో సేవలందించిన వారికిగత పది సంవత్సరాలుగా ఇమ్మడి శివ మోస్ట్పాపులర్ వైశ్య లైవ్ లైట్ అవార్డు మహిళల కు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. వీరవెల్లి శ్రీలత ఇప్పటివరకు పలు నిర్వహిస్తూ పాల్గొంటూ అవార్డులు రివార్డులు కైవసం చేసుకున్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుంటూ తమ ప్రతిభను చాటుకుంటూ సమాజ సేవలో పాల్గొంటూ ఆదర్శంగా నిలవాలని కోరారు, తనకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**గరిడేపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లి లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిమర్రి రంగనాథ్,గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, మేకపోతుల అఖిల్, గుండు సైదులు గౌడ్, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ,గార కుంట తండా సర్పంచ్ రమేష్,సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కానుగు హుస్సేన్ గరిడేపల్లి మండల వాణిజ్య సెల్ అధ్యక్షుడు ఒరుగంటి వీరస్వామి,గట్టికొప్పల లక్ష్మారెడ్డి, గట్టికొప్పల కృష్ణారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు బండ మాధవి నర్సిరెడ్డి, పెండెం కాశయ్య, వార్డు సభ్యులు కర్నే అరుణ లక్ష్మీనారాయణ, కొలిపాక కృష్ణ, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, కుక్కునూరి సైదులు, కుక్కునూరు నాగయ్య, మచ్చ హుస్సేన్,మచ్చ నగేష్,మచ్చ శీను,గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరునికి వైభవంగా జలాభిషేకములు

మేళ్ళచెరువుడిసెంబర్ 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగరా కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం లో ఆదివారం ధనుర్మాస ఉత్సవ 13వ రోజు కార్యక్రమాలలో భాగంగా జలాభి షేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 13వ పాశురగానం, పఠనం, కార్య క్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాదుని రాఘవా చార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం.

నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త



నేరేడు చర్లలో ఆదివారంమండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరిప్రకాష్ , కాంగ్రెస్ నాయకులు కొణతం చిన్న సీతారాంరెడ్డి పేరబోయిన వీరయ్య, చింతమల్ల సైదులు, జంగిలి వెంకటేశ్వర్లు, ఆకారపు వెంకటేశ్వర్లు, దేవులపల్లి శంకరాచారి గజ్జల కోటేశ్వరరావు, కొణతం రాంరెడ్డి, కొనతంఆదిరెడ్డి, గుంటూరు శ్రీనివాస్ మంగ్యా నాయక్ శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు ఇసాక్, ఇంజమూరి శ్రీకాంత్, వీరబాబు, సాయి, చింతలచెరువు సైదులు,ఉదయ్, శ్రీకాంత్, సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

## - ఎమ్మెల్యే బీర్ల అయిల య్య

**ఆలేరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, పథకాల నుంచి గాంధీజీ పేరును తొలగించినా ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచే ఉంటారని ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆయన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా భవనం నుండి ఆలేరు పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవనాధారం కల్పించాలనే ఉద్దేశంతో 2005లో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అయితే మోదీ హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. గతంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన నిధులను కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించేదని, ప్రస్తుతం 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు భరించాలని నిబంధన విధించిందన్నారు. దీని వల్ల తెలంగాణ రాష్ట్రంపై ఏటా సుమారు రూ.1000 కోట్ల భారం పడుతోందని పేర్కొన్నారు. . కేంద్ర ప్రభుత్వ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబంపై కక్షసాధింపులకు మోదీ, అమిత్ షా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఎ.ఏజాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, రాష్ట్ర ఓబీసీ సభ్యుడు ఎగ్గిడి శ్రీశైలం, ముదికొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి శ్రీనివాస్, సర్పంచులు కంతి మధు, యాదిరెడ్డి, బోరిలాల్, కళ్ళ నర్సింహులు, వట్టిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు

# నూతన అక్రిడేషన్ల జారీలో జీవో నెం.252 సవరించాలి.

**ఆలేరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

వర్కింగ్ జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.252ను తక్షణమే సవరించాలని, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం



చేశారు. ఇటీవల ప్రభుత్వం నూతన అక్రిడేషన్ల కోసం జారీ చేసిన జీవో నెం.252 జర్నలిస్టులకు అన్యాయం చేసేలా ఉందని, దీనిని వెంటనే సవరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు చెల్లేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడంతో పాటు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, మండల అధ్యక్షుడు కుళ్ళ సిద్దులు, జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, శనిగరం శ్రీనివాస్, సభ్యుడు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ మెకనైజ్డ్ క్లీనింగ్ మెషిన్స్ అందజేత



**.యాదగిరిగుట్ట, డిసెంబర్ 28,ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానమునకు మూడు ఎలక్ట్రికల్ మేకనైజ్డ్ క్లీనింగ్ మెషిన్స్ ను విరాళంగా అందజేశారు. దేవస్థానమునకు పారిశుభ్రత నిర్వహణకు గాను ఒక్కొకటి రూ. 5.95లక్షల విలువ గల ఎలక్ట్రానిక్ మెకనైజ్డ్ క్లీనింగ్ మెషిన్స్ మూడింటిని కృష్ణ జ్యువెలర్స్ హైదరాబాద్, పూటు రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పూణే, వారలు విరాళముగా అందజేశారు. ఇట్టి వెహికల్స్ ట్రయిల్ రన్ ప్రారంభించబడినది. ఇట్టి మూడు వెహికల్స్ లో రెండింటిని ఆలయ మాడవీధులు శుభ్రపరుచుటకు గాను,ఇంకొక వెహికల్ ను అన్నప్రసాద విభాగము క్లీనింగ్ చేయుటకు ఉపయోగించబడును అని దేవస్థాన అధికారులు తెలిపారు

## జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం

**రాజాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

రాజపేట సాయి నగర్ కాలనిలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ....కుదుదుల(కప్పెర) యాదగిరికి మెరుగైన చికిత్స కోసం జై శ్రీరామ్ ఫౌండేషన్ గ్రామ ప్రజల తరుపున 22800 రూపాయలు ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కోయ మధు, బిర్రు సురేష్, కాసోజు సంపత్, కుమ్మరి లక్ష్మణ్, సంగెం వేణు, మధు, సాధనబోయిన శంకర్, మ్యాక రవి, చిగుళ్ల బీరప్ప, సకినాల చిరంజీవి, సట్టు బాలకిషన్, ఎక్కలదేవి శ్రీహరి జెన్న సిద్దులు, ఎండి సలావుద్దీన్, కాలనీ వాసులు ఎర్రగోకుల కిష్టయ్య, హరిబాబు, మహేందర్, మణికంఠ, గొల్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు యాదగిరి కుటుంబ సభ్యులు జైశ్రీరాం ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏ ఎన్నికలొచ్చినా టీఆర్ఎస్ దే విజయం



**రాజాపేట డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ఏ రకమైన ఎన్నికలొచ్చినా రాజపేట మండలంలో అధిక సీట్లు టీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాజపేట మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ధీమాగా చెప్పారు. ఆదివారం రాజపేటని చిల్కెడి ఫంక్షన్ హాల్ లో నూతనంగా గెలిచిన టీఆర్ఎస్ పార్టీ సర్పంచులకు, ఉప సర్పంచులు వార్డు సభ్యులకు మండల పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా తిరుమలేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచ్ ఫోరంల అధ్యక్షునిగా రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట టీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఇండ్ల అనూష సుమన్, సంపత్ కుమార్, బొడ్డు భాస్కర్, ఠాకూర్ లావణ్య ధర్మేందర్ సింగ్ , ఇండ్ల రాజయ్య, పయ్యావుల ఎల్లయ్య, జిన్నపల్లి బాలరాజు రెడ్డి, కొండ ప్రమీల పాండరి పాల్గొన్నారు.



# యాదగిరి గుట్ట వార్త

## రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు .

**ఆలేరు, డిసెంబర్ 28,ప్రభాతవార్త:**



టంగుటూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సిరిపురం వెళ్లే రహదారి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దూసరి రాఘవేంద్ర స్వయంగా ముందుకు వచ్చి సుమారు రూ.30,000 వ్యయంతో రోడ్డుకు మొరం పోయించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఈ రహదారి ద్వారా టంగుటూరు, శారాజుపేట, సిరిపురం గ్రామాలకు చెందిన సుమారు 100 మంది రైతులు తమ పొలాలకు రాకపోకలు సాగిస్తుండగా, రోడ్డు పునరుద్ధరణతో వారికి ఎంతో ఉపశమనం లభించింది. రవాణా సౌకర్యం పునరుద్ధరించబడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టంగుటూరు, శారాజుపేట, సిరిపురం గ్రామాల రైతులు మరియు గ్రామస్తులు దూసరి రాఘవేంద్ర కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆయన సేవాభావాన్ని ప్రశంసించారు

## నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా నాగరాజు నియామకం.




**.ఆలేరు, డిసెంబర్ 28,ప్రభాతవార్త:**

శారాజీపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిలుకు నాగరాజును నియమించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎ.ఏజాజ్, సాగర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుక కిష్టయ్య శారాజీపేట గ్రామ సర్పంచ్ కంది మధు, ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, వార్డు సభ్యులు కంతి బిక్షపతి, కంతి బాలరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిలుకు నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా నియమితులైన చిలుకు నాగరాజు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కృషి చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.

## రాజాపేట లో కాంగ్రెస్ పార్టీ నిరసన..

**రాజాపేట, డిసెంబర్ 28, ప్రభాతవా**

రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జెండా ఎగరేసిన మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ మాట్లాడారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చడం, రాష్ట్రాలపై 40 శాతం భారాన్ని ఎత్తిన బిజెపి ప్రభుత్వం తక్షణమే మహాత్మా గాంధీ పేరు కొనసాగించుకుంటూ గతంలో కేంద్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేసిన విధంగానే ఇదే ప్రభుత్వం కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూడిగే పెంటయ్య గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజాపేట అధ్యక్షులు ఐరేణి నవీన్, సర్పంచులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు
తిరుమలగిరి డిసెంబర్ 28 ప్రభాతవార్త



కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు 140 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ తిరుమలగిరి మండల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జెండా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ. బ్రిటిష్ బానిస సంకెళ్లను విముక్తి చేసి, దేశానికి స్వతంత్రం సాధించి, నవభారత నిర్మాణానికి పునాదులు వేసి, దేశాన్ని అభివృద్ధిలో అగ్రపతం లో నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీ. త్యాగం నుంచి స్వప్నం వరకు, ఉద్యమం నుంచి పాలన వరకు దేశమంటేనే కాంగ్రెస్. నాడు కాంగ్రెస్ సారధ్యంలో ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితమే నేటి అభివృద్ధి ఫలాలు. త్యాగాల పునాదులపై కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నిలబెడితే, ఇవ్వాలా భారత చరిత్రను కాషాయ పార్టీ చేద పురుగులు తొలుస్తున్నాయి. దేశ సహజ సంపాదన తింటున్నాయి. రాజ్యాంగాన్ని మార్చి, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను వక్రీకరిస్తున్నాయి. వ్యవస్థలను బానిసలుగా చేసి నియంత పాలన చేస్తున్నాయి. సర్వమాత సమ్మేళనం గా వీర జిల్లే భారత వనిని మతం ముసుగులో ఆర్ఎస్ఎస్ వ్యవస్థ కలుషితం చేస్తుంది అని అన్నారు. అభినవ భారతంలో ఈ దేశానికి మరో స్వతంత్రం రావాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోనే మరో విముక్తి పోరాటం చేయాల్సి ఉంది. దేశ అవతాన్ని దెబ్బతీసే మతపిచ్చి గాళ్లను బంగాళాఖాతంలో కలపాల్సి ఉంది. ఆనాటి కాంగ్రెస్ శ్రేణుల త్యాగం, ధైర్యం ఆయుధాలుగా చేసుకొని బిజెపి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉద్యమానికి సిద్ధ పడ్డారు అని అన్నారు. మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో స్థాపించిన సంస్థలను నిర్వీరం చేస్తుందని, ప్రజల అధికారులను ఆర్ఎస్ఎస్ లక్కోవడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మతం పేరుతో ఓట్లు అడగలేదని, ప్రజలను ఐక్యం చేస్తుందని.. అయితే బిజెపి విడదీస్తుందని విమర్శించారు. ఎన్నికల గురించి కాదు దేశం కోసమే మన పోరాటం అంటూ ఆయన తెలిపారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలు, సంక్షేమ ఫలాలు అర్హులైన అందరికీ అందుతాయని అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో గాని స్థానిక ఎంపీటీసీ , జెడ్పిటిసి ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ జెండా తుంగతుర్తి నియోజకవర్గ గడ్డ మీద రెపరెపలాడాలని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్, మండల సేవాదళ్ అధ్యక్షులు యాదగిరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ నాయకులు చింతకాయల సుధాకర్, వంగాల దానయ్య, మాజీ కౌన్సిలర్లు గుగులోతు భాస్కర్ నాయక్, బత్తుల శ్రీనివాస్, దుప్పల్లి అబ్బాస్, యాదగిరి, నూతనంగా ఏర్పాటైన గ్రామ సర్పంచులు ధరావతు రామోజీ, గుగులోతు ప్రేమ్ కుమార్, బానోతు లక్ష్మణ్ నాయక్, తాటిపాముల సర్పంచ్ కృష్ణయ్య , కొమ్ము సోమన్న ప్రేమ్ ప్రసాద్ బాలాజీ, లకావతు భగవాన్ సింగ్, బిచ్చు నాయక్, ఉప సర్పంచ్ భూక్యా నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయక్, నాయిని కృష్ణ, గుగులోతు సుధాకర్ నాయక్, మండల వికలాంగుల అధ్యక్షులు లకావతు హుస్సేన్, సంత్ సేవాలాల్ మండల కమిటీ అధ్యక్షులు రాములు నాయక్, వెంకన్న , ఉపేందర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే

.డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణా నాయక్.
.నూతనకల్.. డిసెంబర్ 28 ప్రభాతవార్త.

.ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేసి మాట్లాడారు. దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని, ఆ దిశగానే నిరుపేదలకు ఇండ్ల పంపిణీ, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే లక్ష ్యంతో ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాండవుల లింగన్న, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, మరికంటి మధు, కందుకూరి



శ్రీకాంత్, ఉప్పలయ్య, తొనుకునూరి సైదులు గౌడ్, భూరెడ్డి సంజీవరెడ్డి, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, బంటు బద్రి, మద్దెల సురేందర్, బద్దం ప్రశాంత్ రెడ్డి, మూడ్ శంకర్ నాయక్, కుంట చంద్రారెడ్డి, మేడిపల్లి అశోక్, మొగుళ్ళ వెంకన్న, నకిరకంటి మధు, మూడ్ మోహన్, కందుకూరి శ్రీకాంత్, దేవరకొండ సాయి, మరికంటి అశోక్, మూడ్ చందు, సానబోయిన శంకర్, గుగులోతు వెంకన్న, కాటేపల్లి దేవకుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగికి శ్రద్ధాంజలి ఘటించిన కమీషనర్ హన్మంత రెడ్డి



.సూర్యాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

మున్సిపాల్టీలో పారిశుద్ధ్య విభాగం నందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేయుచున్న బండారు మురళి అకాల మరణం చెందినందున ఏరియా హాస్పిటల్ లో ఉన్నఅతని పార్థివ దేహానికి మున్సిపల్ కమిషనర్ చొక్క హన్మంత రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్ , తెరాస పట్టణ నాయకులు వల్దాస్ జానీ సానిటరీ జవాన్లు వేణు, ఖమ్రుద్దీన్ హనుమంతు, శ్రీను, విక్రమ్, మరియు మున్సిపల్ యూనియన్ నాయకులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మార్గంపై భగవద్గీత బోధన

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 28 (ప్రభాత వార్త)



సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో రాబోయే ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల ఆధ్యాత్మిక విశిష్టతను ప్రజలకు తెలియజేయడానికి త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక తొర్రూరు కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. భగవద్గీత జ్ఞానం ప్రకారం క్రాంతి అంటే తిరుగుబాటు, సంక్రాంతి అంటే మనిషిలోని దుర్గుణాలపై తిరుగుబాటు అని వివరించగా, భోగి మంటలు సుఖభోగ వాంఛలు, కర్మబంధాలను అగ్నికి ఆహుతి చేసే ప్రతీకలని తెలిపారు. కోరికలు, కర్మలు నశించినపుడే ఉత్తరాయణం రోజున మోక్షం, విముక్తి లభిస్తాయని, జ్ఞానాగ్నితో కర్మలను కాల్చుకుని ప్రతి ఒక్కరూ జ్ఞానులు, యోగులుగా మారాలనే పండుగల అంతరార్థాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు కమిటీ అధ్యక్షుడు సుధాకర్‌తో పాటు గణేష్ శర్మ, అశోక్ శ్రేష్టి, శ్రీనివాస్, దశరథ, రామచంద్రయ్య, రాణి, సమత, నాగమణి, పావని పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## సూర్యాపేట జనగాం రూట్లలో మరో బస్ ఏర్పాటు

తిరుమలగిరి డిసెంబర్ 28 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల ప్రజలకు ఆర్టీసీ వారి మరో శుభవార్త సూర్యాపేట జనగామ రూట్ లో సూర్యాపేట ఆర్టీసీ డిపో నుంచి కొత్తగా మరో బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ బస్సు ప్రతిరోజు రాత్రి 830 గంటలకు సూర్యాపేట డిపో నుంచి బయలుదేరి తిమ్మాపురం, అర్వపల్లి, నాగారం, ఫణిగిరి మీదుగా తిరుమలగిరికి రాత్రి9.30 గంటలకు చేరుతుంది. రాత్రి బస్సు తిరుమలగిరిలోనే నైట్ హాల్ట్ చేసి తిరిగి ఉదయం 5.15 గంటలకు బయలుదేరి 5.40 కి అర్వపల్లికి చేరుకుంటుంది. ఇక్కడి నుంచి సూర్యాపేటకు 6.30 గంటలకు చేరుతుంది. ఈ బస్సు కొత్తగా రాత్రి నుంచి ప్రారంభమైంది. ఈ ప్రాంత ప్రజలు ఈ బస్సును సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీ ్మనారాయణ , అసిస్టెంట్ మేనేజర్ సైదులు కోరారు.

## 30న ఉచిత కంటి వైద్య శిబిరం

తిరుమలగిరి డిసెంబర్ 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి వారిచే మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ఈనెల 30 తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం పెన్షనర్స్ భవన్లో నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సంకేపల్లి విటల్ రెడ్డి, బనువరి నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్లచే సమగ్ర కంటి పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు చేస్తారని, ఇట్టి అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగులు, జర్నలిస్టులు వినియోగించుకోవాలని వారు కోరారు.


## ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మోతె.. డిసెంబర్ 29 ప్రభాత వార్త..

మోతె మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నాయకులు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, పార్టీ ఆవిర్భావ ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు సాలయ్య, బొల్లం నారాయణ, అయితబోయిన వెంకన్న, బొక్క యల్లారెడ్డి ,వార్డు సభ్యులు అనంతుల బద్రమ్మ శ్రీను, దోసపాటి వీరబాబు, గోళ్ల గోపుల రమేష్, ఎస్కే జహంగీర్, జలగం ఆంజనేయులు, ఇండ్ల పరుశరాములు, నిమ్మన గోటి శ్రీకాంత్, బొక్క లింగారెడ్డి, నరాల కృష్ణారెడ్డి, కారింగుల మాల్సూర్, గంగాధర్, గణేష్ తదితరులు హాజరయ్యారు.

# నిషేధిత చైనా మాంజా అమ్మినా కొన్నా కఠిన చర్యలు తప్పవు



నాగారం డిసెంబర్ 28 ప్రభాతవార్త.

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం కోసం వాడే నిషేధిత చైనా మాంజా అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని నాగారం ఎస్ ఐ చిరంజీవి అన్నారు.ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చైనా మాంజా వినియోగిస్తుండటం వల్ల పక్షులు, మూగజీవాలు మనుషుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోంది ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేస్తోంది హెచ్చరించారు.చైనా మాంజా దారం గాజు పొడి ఇతర రసాయనాలతో తయారు చేయబడటం వల్ల అత్యంత పదునుగా ఉంటుంది అని అన్నారు . ద్విచక్ర వాహనదారులు, పాదచారుల జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు.ప్రయాణ సమయంలో చైనా మంజా అడ్డు తగిలితే గొంతు కోసుకుపోయి ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయి అన్నారు అన్నారు.ఆకాశంలో ఎగిరే పక్షులు ఈ దారంలో చిక్కుకుని, రెక్కలు తెగిపోయి మరణిస్తున్నాయి అన్నారు. ఈ ప్లాస్టిక్ నైలాన్ దారం భూమిలో కరగదు దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుంది అన్నారు.ఈ దారం విద్యుత్ తీగలకు తగిలినప్పుడు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఆలోచించాలని చైనా మంజా నిషేధానికి సహకరించాలని కోరారు.

## ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం కుట్ర

మోతె డిసెంబర్ 29 ప్రభాత వార్త..

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించాలనే ఉద్దేశంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిరికొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ పథకానికి పేరు మార్చడం, కేంద్ర–రాష్ట్ర నిధుల వాటాను 90:10 నుంచి 60:40కు తగ్గించడం పథకాన్ని నిర్వీర్యం చేయడానికే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామీణ ప్రజల జీవనోపాధి, వలసల నివారణ, బీడు భూముల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొర్రా వెంకటేష్, ఉపసర్పంచ్ రావుల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి, రాజిరెడ్డి సతీష్‌బాబు, కిష్టయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మన్కి బాత్ ను వీక్షించిన బీజేపీ నాయకులు

రామన్నపేట, డిసెంబర్28 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 129 మన్ కీ బాత్ ఎపిసోడ్ ను రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలోని బోటిమీదిగూడెంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆదివారం నాడు వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాటుపడుతుందని, నిరంతరం అట్టడుగు వర్గాల వారికి న్యాయం చేకూరే విధంగా అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిలో భారత్ నిలిచిందని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని దేశ పౌరులందరూ చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలకలపల్లి గిరి, యాదాసు లక్ష్మణ్ కుమార్, దోగిపర్తి భాస్కర్, ఏలూరి రవి, చొల్లేటి చంద్రశేఖరాచారి, గుండాల అంజయ్య, శుభకోటి శశి కృష్ణమాచారి, కర్నాటి నరేష్ నేత, తెలకలపల్లి పెద్ద బిక్షం, మామిండ్ల కృష్ణ, ఆడెంద హరినాథ్, బూడిద ఉదయ్ కుమార్, పున్న శ్రీవివికాంత్, మామిళ్ళ రామ్ నరేందర్, సూరపల్లి నరేష్, కొమిరి తిరుమల్, ఆదొండ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, కూలీ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 19న దేశవ్యాప్తంగా వర్గ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ర్యాలీలు, ప్రదర్శనలు, సభలను జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ పిలుపునిచ్చారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తిరందాసు గోపి మీటింగ్ హాల్‌లో జరిగిన సిఐటియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశానికి అన్నం పెట్టే రైతులను నష్టపరిచే మూడు వ్యవసాయ చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నించిందని, దేశవ్యాప్తంగా రైతులు సాగించిన ఉద్యమంలో 750 మందికి పైగా రైతులు ప్రాణత్యాగాలు చేసిన ఫలితంగా వాటిని రద్దు చేస్తామని నాడు ప్రధాని మోదీ ప్రకటించారని, అయితే నేడు అదే చట్టాలను దొంగచాటుగా అమలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలోనే విద్యుత్ సవరణ బిల్లును తీసుకువచ్చి రైతులకు అందుతున్న సబ్సిడీలను దెబ్బతీయాలని చూస్తున్నారని తెలిపారు.దేశ స్వాతంత్రం తర్వాత కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచారని, యూనియన్ ఏర్పాటు చేసే హక్కు, సమ్మె చేసే హక్కును కాలరాశారని విమర్శించారు. పని భద్రత లేకుండా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టారని, ఈ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విత్తన చట్ట సవరణల ద్వారా విదేశీ విత్తనాల దిగుమతులకు ద్వారాలు తెరిచారని, దీని వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధరలు దక్కకుండా పెట్టుబడిదారులకు లాభాలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో పండించిన విత్తనాలను సుమారు 30 దేశాలకు ఎగుమతి చేస్తున్నప్పటికీ, నేడు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం దిగుమతులను ప్రోత్సహించడం ద్వారా రైతులను దెబ్బతీస్తున్నారని అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి గతంలో కేంద్రం 90 శాతం నిధులు అందిస్తే, వాటిని క్రమంగా 60 శాతానికి తగ్గించిందని, రాష్ట్రాలు 40 శాతం నిధులు కేటాయిస్తేనే కేంద్రం వాటా ఇస్తామని షరతులు విధించి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూకేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, కూలీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ స్థాయి వరకు ఉద్యమాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జనవరి 15, 16, 17 తేదీల్లో జిల్లాల వ్యాప్తంగా నిర్వహించనున్న జీపు జాతాను, అలాగే జనవరి 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన, సభలను విజయవంతం చేయాలని కార్మికులకు, రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం; వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నరసింహ; రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్; అలాగే సంఘాల నాయకులు దాసరి పాండు, యండి పాషా, మాయ కృష్ణ, గొరిగే సోములు, తుర్కపల్లి సురేందర్, గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, రామకుమారి, కుమారి, చెక్క రమేష్, నకిరేకంటి రాము, ఎదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం

నూతనకల్..డిసెంబర్ 28 ప్రభాతవార్త...



హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మాలాధారణ స్వాముల ఇరుముడి మహోత్సవాన్ని మండల కేంద్రంలోని శ్రీ పార్వతిసమేత శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకాలం నిత్య నియమావళితో దీక్షలు చేసి శబరిమల వెళ్లేందుకు ఆలయంలో వేకువ జామునసే ఆలయ పూజారి శ్రీరాం శర్మ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం ఇరుముడితో స్వామియే శరణం శరణం అయ్యప్ప అంటూ శబరిమల బయలుదేరి వెళ్లారు. గురుస్వామి నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాములు కొల్లు మహేందర్ రెడ్డి మద్ది సుధీర్ రెడ్డి భూరెడ్డి మధుకర్ రెడ్డి చేకూరి మోనిష్ రెడ్డి తదితరులు శబరిమల తరలివెళ్లారు వెళ్లారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శబరిమల బయలుదేరిన

## అయ్యప్ప స్వాములకు కుటుంబ సభ్యులు పూలమాలతో సత్కరించారు



జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 28 (ప్రభాత వార్త)

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సీపీఎం సీనియర్ నాయకులు, కాసర్లపాడు మాజీ సర్పంచ్ కామ్రేడ్ నల్లు శేఖర్ రెడ్డి మృతదేహంపై సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అరుణ పతాకం కప్పి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు నివాళులు అర్పించారు. అనంతరం కామ్రేడ్ నల్లు శేఖర్ రెడ్డి మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం బీబీనగర్ ఎయిమ్స్ కళాశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఉప్పు సత్యనారాయణ, మచ్చ నరసయ్య, సకినాల జానయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

అడ్డగూడూరు, డిసెంబర్ 28 ప్రభాత వార్త:

రానున్న ఏ ఎన్నికలు వచ్చినా ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన బీసీ సర్పంచులకు నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీసీలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇకనైనా బీసీలు మేల్కొని జనరల్ స్థానాల్లో కూడా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జి అనంతుల దేవాజీ , మాజీ ఎంపిటిసి బాకీ బాలయ్య, బీసీ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య వివిధ గ్రామాల సర్పంచులు పూజారి వనజ, సైదులు, రాచకొండ రమేష్, ఏనూతన ఉపేంద్రనాగరాజు, పోలిశెట్టి బాలశౌరి, కన్నెబోయిన లింగస్వామి, చుక్క బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న బోస్ వర్ధంతిని జయప్రదం చేయాలి



నేరేడుచర్ల,డిసెంబర్ 28 ప్రభాతవార్త
ఈనెల 30న అమరజీవి కామ్రేడ్ దామినేని బోస్ వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ ఆదివారం కోరారు. స్థానిక టౌన్ హాల్ సమీపంలోని బోస్ స్థూపం వద్ద ఉదయం 10 గంటలకు వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బోసన్న అభిమానులు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## ఘనంగా 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

పాలకవీడు,డిసెంబర్,28, ప్రభాతవార్త



పాలకవీడు మండల కేంద్రంలో ఆదివారం 141 వ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగురవేసి మాజీ ప్రధానులు స్వర్గీయ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం స్వీట్స్ పండ్లు పంచిపెట్టి, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో భారత దేశ అభివృద్ధి సంక్షేమంలో మహోన్నత పాత్ర కాంగ్రెస్ పార్టీ పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా లక్ష కుంకుమార్చన పూజ

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపా లసీతారామచంద్ర స్వామి ఆలయం లో శనివారం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయంలో ఉదయం





విష్ణుసహస్రనామార్చన ఫల పుష్పముల తో గోదాస్తోత్ర రం, రామానుజస్తోత్త రములు, తిరుప్పావై సేవాకాలం, మంగళ శాసనాల కార్య క్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూజ నిమిత్తం తెచ్చిన కుంకుమ ను హుజూర్ నగర్ పట్టణంలో పురవీధు లలో మంగళ వాయిద్యాల తో ఊరేగించి మరల దేవా లయంకు తెచ్చి స్వామి వా రికి గోదాదేవి అమ్మ వార్లకు పంచా మృతాలతో అభిషే కం నిర్వహించి ఉత్సవ మూర్తులను కొటారు ప్రవే శం చేసి అర్చకులు స్థానా చార్యులు, ఇతర స్వాము లచే గోదాసహస్రం,లక్షకుం కు మార్చన పూజ అత్యం త వైభవంగా నిర్వహించా రు. నీరాజనమంత్రపుష్ప ములు తీర్థ, అన్న ప్రసాదా ల వినియోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో కార్యనిర్వహణా ధికారి గుజ్జుల కొండారె డ్డి స్థానాచార్యులు శ్రీనివాసచా ర్యులు, రామకృష్ణమాచా ర్యులు, ఆలయ అర్చకులు రంగబట్టారవార్యులు భా స్కరాచార్యులు మురళీ కృష్ణమాచార్యులు, నరసిం హచార్యులు,కోట సూర్య ప్రకాశరావు, పొనుగుపాటి అశోక్,గుండా రమేష్, దేవ రం రవీందర్ రెడ్డి, బాచిమం చి కొండయ్య చంద్రశేఖర్, కంచర్ల అరవిందరెడ్డి, పశ్య పిచ్చమ్మ, వెన్నా పద్మ, భా రతమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్న స్వామి.
ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ పాలకవర్గం.
స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తులు.





**మఠంపల్లి. డిసెంబర్ 28 ప్రభాతవార్త:** పవిత్ర కృష్ణా నది తీరాన భక్తులుకోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబయింది నేటి నుండి రెండు రోజులపాటు కన్నుల పండుగ జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ పాలకవర్గం వారు ఈ నెల 29 సోమవారం ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యం వేదమంత్ర పఠనంతో ఉత్సవాలను శాస్త్రోక్తంగా ప్రారంభించ నున్నారు వేద పండితులు ఈనెల 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉదయం ఆలయంలో ప్రతః కాలార్చన శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ స్వామికి అభిషేకం ప్రబోధి నివేదన మంత్రపుష్ప నీరాజనములు అనంతరం శ్రీ స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించనున్నారు అనంతరం వేదమంత్ర పఠనంతో కొంటారి ప్రవేశం తదితర కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు స్వామివారు వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో మట్టపల్లి కి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తరించనున్నారు రానున్న భక్తులకు మంచినీటి సౌకర్యం క్యూ లైన్లు ఏర్పాటు అల్పాహారం ఏర్పాట్లు చేయనున్నారు ఆలయ పాలకవర్గం వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాలలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు సత్రాల నిర్వాహకులు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు హుజూర్నగర్ కోదాడ ప్రాంతాల నుండి ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చే భక్తులకు దాచేపల్లి పిడుగురాళ్ల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయకుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. జ్యోతి మాట్లాడుతూ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు రానున్న సందర్భంగా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా రెండు రోజులు పాటు ఆలయ ప్రాంగణంలో హరికథలు, బుర్రకథలు పురాణ కాలక్షేపం, భక్తి విభారి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు

## కాంగ్రెస్ కార్యకర్తకు మోతిలాల్ నాయక్ ఆర్థిక సహాయం

**50వేల రూపాయల చెక్కు అందజేత..**



**పాలక వీడు, డిసెంబర్,28, ప్రభాతవర్త** పాలకవీడు మండలంలోని గుండె బోయిన గూడెం గ్రామ పంచాయతీకి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తకు ఆదివారం పాలకవీడు మండలం మాజీ జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. గుండె బోయిన గూడెం గ్రామ పంచాయతీ జనరల్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ముండ్ల నగేష్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం తన గ్రామంలో కష్టపడ్డాడని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ హయాంలో అనేక రకాలుగా వేధించిన భయపడకుండా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన పార్టీ కష్టకాలంలో నిలబడ్డాడని గుర్తు చేశారు గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ చెక్కును కూడా రానివ్వకుండా అప్పటి నాయకులు అడ్డుపడ్డారని అన్నారు.అనేక రకాలుగా బిఆర్ఎస్ నాయకులు వేధించిన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. ఓడిన గెలిచిన. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలు ఉండేలా చూస్తామని పార్టీ కార్యకర్తలకు భరోసానిచ్చారు.. ఈ కార్యక్రమంలో, దాసరి బ్రహ్మనాయుడు మంత్రిపల్లి గోపాలకృష్ణ జానపటి చెంచయ్య గోపి వెంకటేష్, శ్రీకాంత్, అశోక్, దాసరి నాయుడు సోషల్ మీడియా గుండెబోయిన గూడెం తదితరులు పాల్గొన్నారు.

## గుండు రామాంజి గౌడుకి ఘన సన్మానం

గరిడేపల్లి ,డిసెంబర్ 28 ప్రభాతవార్త.
మండలంలోని రాయని గూడెం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నికైన గుండు రామాంజి గౌడ్ ని 1992 10వ తరగతి బ్యాచ్ ఓల్డ్ స్టూడెంట్స్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామాంజిగౌడ్ గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కోరారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామాంజిగౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో అంతయ్య, అందే సత్యం, మాజీ ఎంపీటీసీ కుక్కడపు గురవయ్య గౌడ్, మేకల సత్యనారాయణ, కడప భాస్కర్, ముస్తఫా, సతీష్, వీబాబు, సునీత, పద్మ, ధనలక్ష్మి, నాగమణి, ఆదిలక్ష్మి, నిర్మల, శారద, మంగమ్మ, నరసయ్య, నరసింహాచారి, యాదగిరి రెడ్డి, వెంకటశ్వర్లు, సూర్యనారాయణ, నాగయ్య, అంజయ్య, శ్రీను, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి. డిసెంబర్ 28 ప్రభాతవార్త.



ప్రభుత్వం సరఫరా చేస్తున్న గొర్రెల మేకలకు నట్టాల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుక్కల కరుణ నాగరాజు అన్నారు ఆదివారం మండల పరిధిలోనియాతవాకిళ్ల గ్రామంలో నట్టల నివారణ మందులు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం రాయితీతో అందజేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు గొర్రెల మేకల యజమానులు నట్టల నివారణ వ్యాక్సిన్ వినియోగించుకోవాలని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో మండల పశువైద్య అధికారి డాక్టర్ జి.శ్రావణి ఆర్.రమాకాంత్ లిఖిత, తీ.హనుమ గోపాలమిత్ర మరియు గొర్రెల మేకల పెంపకందారులు,రైతులు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం పెద్ద వీరయ్య పాల్గొన్నారు.

# బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాల భవనాల ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మాడుగులపల్లి, డిసెంబర్ 28ప్రభాత వార్త.







బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అన్నారు. చదివితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను ప్రారంభించారు. అంతేకాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మాయిలు పట్టు పట్టి చదివి పైకి రా వాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినిని విశాఖపట్నం కు ఫ్లైట్ ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవత్సరం ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్ని తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కె జి బి వి పాఠశాల అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే న వ స కా రా న్ని అందిస్తానన్నారు .అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకోవాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా, వాటిని సాధించుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి చదువు చెప్పాలని అన్నారు .నల్గొండ జిల్లా కేంద్రంలో బొట్టుగూడా ప్రాథమిక పాఠశాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాల తో నిర్మాణం చేపట్టడం జరిగిందని, సంక్రాంతి లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు ఆలోచించవద్దని తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 20000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. కెజిబివి పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన మీదట మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఫర్నిచర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14 కోట్ల రూపాయలతో తహసిల్దార్, ఎంపిఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఎ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు. మాడుగుల పల్లి కె జి బి వి కి కొత్త బిల్డింగు రావడం వల్ల అన్ని సౌకర్యాలు సమకూరుతాయని, అందువల్ల బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలు పొందాలని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మాడుగులపల్లి సర్పంచ్ నరేష్ ,తదిత రులు మాట్లాడారు. ముందుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత పాఠశాల రిపోర్టు చదివి వినిపించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో,ఎం ఈ ఓ, ప్రజా ప్రతినిధులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మాన్ కీ బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు

చౌటుప్పల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 129వ మాన్ కి బాత్ ప్రాయోజిత కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి నాయకులు స్థానిక 32,33,36వ బూత్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా భారత దేశం రక్షణ శాఖలో సాధించిన విజయాలను ప్రధాని వివరించారు. ప్రపంచ దేశాలకు ధీటుగా రక్షణ రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా భారత్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రానమనగోని శంకర్, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన, దూడల భిక్షం, ముత్యాల భూపాల్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కట్ట కృష్ణ, ఉబ్బు భిక్షపతి, దిండు బాస్కర్, ఐలయ్య, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, గోశిక నీరజ, గోశిక బావనారుషి, గోశిక ధనుంజయ్య, గోశిక నరహరి, జెల్లా నారాయణ, పేరెపల్లి లింగస్వామి, పోలోజు నర్సింహాచారి, గోశిక మురళి, జనార్ధన్, శ్రీనివాస్, ప్రమీల, దేవకమ్మ, దివ్య, లక్ష్మమ్మ, బాలరత్నం, బొడ్డు మల్లేశం, గణేష్, శివశంకర్ తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన బీరప్ప కళ్యాణం వేడుకలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



హైదరాబాద్ శివారులోని తెల్లపూర్‌లో బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ వేదమంత్రోచ్చారణలు, శాస్త్రోక్త పూజల మధ్య సాగిన ఈ కల్యాణ ఘట్టం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం నుంచి రాత్రివరకు కొనసాగిన కార్యక్రమాల్లో భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.ఈ కల్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ట్రస్ట్ చైర్మన్ ఎగ్గే మల్లేశం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్ల అయిలయ్య , తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు క్యామ మల్లేశం, ఎంపీ రఘునందన్ రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని బీరప్ప కామరాతి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నిర్వహించిన కల్యాణ ప్రక్రియలో దేవతలను నూతన వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణాన్ని నిర్వహించారు.బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం కురుమ (గొల్ల) సమాజానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన ఉత్సవంగా గుర్తింపు పొందింది. ఈ ఉత్సవం సమాజ ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకునే వేదికగా నిలుస్తోందని పలువురు పెద్దలు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా యువత సంప్రదాయాల వైపు ఆకర్షితులవుతుండటం సానుకూల ప రిణా మం గా పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ బీరప్ప కామరాతి దేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. కురుమ సంఘం ద్వారా చేపడుతున్న సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగింది. సమాజ అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవం నిర్వాహకులు ముఖ్య అతిథులను గొంగడి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలు, సంప్రదాయ వైభవం మేళవించిన ఈ కల్యాణ మహోత్సవం తెల్లపూర్ ప్రాంతంలో ఒక ఆధ్యాత్మిక పండుగ వాతావరణాన్ని సృష్టించి, భక్తుల మనసుల్లో నిలిచిపోయేలా సాగింది.



## సంస్థాన్ అభివృద్ధికి నిరంతర కృషి

సర్పంచు ఉప్పల విజయలక్ష్మీలింగస్వామి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామని సర్పంచు ఉప్పల విజయలక్ష్మీ లింగస్వామి అన్నారు. గ్రామ అభివృద్ధిపై ఆదివారం పంచాయతీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల ప్రధాన సమస్య అయిన కోతులు, కుక్కల దాడి నుంచి రక్షించేందుకు రెండు, మూడు రోజుల్లో ఆ దిశగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో నెలకొన్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించేందుకు 2 వేల లీటర్ల ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు ముందుగుల బాలక్రిష్ణ, పందుల యాదగిరి, సూరవల్లి వెంకటేశం, మహ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలక్రిష్ణగౌడ్, సింగపంగ ప్రశాంతి రమేష్, సింగం భిక్షపతి, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీల ఆధిపత్యం ఇక చెల్లదు

## ఎక్సైజ్ డిపోను సూర్యపేటకు మార్చాలి.

కోదాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త : నల్గొండ ఎక్సైజ్ డిపోలో మద్యం కాటన్ లోడింగ్ లో ఇతర జిల్లాలలో ఎక్కడా లేనట్టుగా రేట్లు పెంచేందుకు నిర్ణయం తీసుకొని 5వ తేదీ వరకు తేల్చాలని అల్టిమేట్ ఇవ్వడం దారుణమని. ఇక వారి ఆధిపత్యం చెల్లదని నల్గొండ ఎక్సైజ్ డిపో పరిధి వైన్ షాపుల యాజమాన్యాల సంఘ అధ్యక్షులు చేర్యాల వెంకటాచారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పట్టణ పరిధిలోని సీతారామ ఫంక్షన్ లో వైన్స్ యజమానులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిపోలో లోడింగ్ చేసే హమాలీలలో నీ 156 మందిలో సగం మందికి పైగా నకిలీ కార్డు దారులేనని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఎక్సైజ్ అధికారులు నిజ నిర్ధారణ చేసి



చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్ జిల్లాలలో కాటన్ కు 6 రూపాయలు ఉండగా ఇక్కడ 9 రూపాయలు 50 పైసలు ఇస్తున్నామని, ఇక అంతకంటే పెంచాలని అల్టిమేట్ ఇవ్వడం శోచనీయమన్నారు. హమాలీ కార్డు రేటు 50 లక్షల పలుకుతుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు.. ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేయాలన్నారు. దీంతోపాటు రేట్లు పెంచకపోవడంతో పనిగట్టుకుని డ్యామేజ్ చేస్తున్నారని ఆరోపించారు. వారి ఆగడాల నిరసిస్తూ ఐదవ తేదీన డిపో ఎదుట అమీ తుమీ తేల్చుకునేందుకు500 మంది యజమానులతో ఆందోళన చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తమ పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని, ఈ వ్యాపారాన్ని వృత్తిగా మార్చుకోవటం వల్ల లక్షలాది రూపాయలు వెచ్చించి వైన్ షాపులు నడుపుతున్నప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా ఖర్చులు పెరుగుతున్నందున నల్లగొండ డిపోను సూర్యాపేటకు మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలపై త్వరలో జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఎక్సైజ్ లేబర్ కమిషనర్లను కలిసి తమ గోడును వినిపించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోమని కోరనున్నట్లు ఆయన తెలిపారు. వారం రోజులు షాపులు మూసివేసైనా హమాలీల ఆధిపత్యానికి తల వొగ్గేది లేదని, చావో రేవో తేల్చుకుంటామన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు సత్యనారాయణ రెడ్డి, సైదిరెడ్డి వెంకటరెడ్డి, రుక్మారావు, విటల్ రెడ్డి, కంది బండ సత్యనారాయణ, వైన్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం..



కోదాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 22వ వార్డు సాయి నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తూణం కృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టిన, పరిశ్రమలు పెట్టిన, బ్యాంకులను జాతీయం చేసినా, రైతులకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ మతతత్వంతో దేవుళ్ళ పేరిట రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, నాయకులు తూనం కృష్ణ, పత్తిపాక జనార్ధన్, బాబా, సుందరి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రెడ్డి, గద్దె రఘు, రాణిబోతు సత్యనారాయణ రెడ్డి, వీరబాబు, నవీన్, గోపి రెడ్డి, వల్మారెడ్డి, ఉప్పు నవీన్, వీరారెడ్డి,స్వాతి,ఇందిరా,బోధ సత్యనారాయణరెడ్డి, వెంకట్రావు,సైదులు, భాగం కోటయ్య, కర్ల గారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మునగాల, డిసెంబరు 28, ప్రభాతవార్త :కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి పతాకావిష్కరణ గావించి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఉత్తం ప్రవేశపెడుతున్న ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాసరావు, ఉప్పుల జానకి రెడ్డి, శెట్టి గిరి, బెజవాడ గోవర్ధన్, అక్కినపల్లి రవి, అంజయ్య, సురేష్ ,శ్రీను, నాగరాజు ,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల లో హద్దు మీరితే చర్యలు తప్పవు

మునగాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకల్లో హద్దులు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్లేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మెలగాలన్నారు.



## సమాజ సేవ లో భాగస్వామ్యం గొప్పది



మునగాల ,డిసెంబర్ 28, ప్రభాతవార్త : సమాజ సేవలో భాగస్వామ్యత గొప్పదని కే.ఆర్.ఆర్ పూర్వ విద్యార్థి వై గోపిరెడ్డి తెలిపారు.కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ భాగస్వామ్యత పుచ్చుకోవటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు నడవాలి అన్నారు. విద్యతోపాటు సమాజం పట్ల అవగాహన కలుగు తుందన్నారు.ఈ ప్రత్యేక శిబిరం తో విద్యార్థుల లో ఆత్మస్థైర్యాన్ని, మానవీయ విలువలను, స్నేహ సంబంధాలను, విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, రామ్ చందర్ గౌడ్ , గాలి శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు అజీజ్ మియా.అశ్విని.నరేష్ .. నరేష్ . కామేశ్వరి . కళ్యాణి.. బిక్షం. గ్రామ పెద్దలు. లక్ష్మీనారాయణ. లక్ష్మయ్య. శ్రీను వెంకన్న . వినోద్ అంజయ్య. నాగరాజు లింగయ్య కనకయ్య .వెంకయ్య . హరీష్. మనోజ్. మహేష్. బాబు. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ ఆశ్రమంలో రాజపేట శాఖకు ప్రత్యేక ప్రశంసలు

.. రాజాపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త : శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో ప్రత్యేక పాత్ర పోషించిన రాజపేట శాఖ ను అభినందిస్తూ మర్కుకు ఆశ్రమంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, శాఖ అధ్యక్షులు నంగునూరు రాజులను ప్రత్యేకంగా అభినందించారు. ఆశ్రమ ఆలయ దేవతామూర్తుల ఫోటో ప్రత్యేక నానాన్ని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం, ఆలయ భక్తులు శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదు ల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దంపతులు, నంగునూరు జగదాంబ, బీర్రు భాగ్యలక్ష్మి, పెంట రజిత, భోగ లతా, నాల్ల పద్మ, పుష్ప, పరమేశ్వరి, చామకూర అరుణ, రత్న, ఉపేందర్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో ప్రత్యేక భాగస్వామ్యం పొందిన రాజాపేట శాఖ వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. రాజపేట శాఖ ఎందరికో స్పూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఇలానే కొనసాగించాలని వారు ఆశించారు.ఆధరాసుపల్లి శ్రీధర శర్మ ప్రోత్సహం తో రాజాపేట శాఖ విజయవంతంగా కొనసుతోందని అధ్యక్షులు నంగునూరి రాజు చెప్పారు.

## కోదాడ ఆగ్రోస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



కోదాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త : కోదాడ పట్టణంలో కోదాడ ఆగ్రోస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ను టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆగ్రోస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఐక్యత క్యాలెండర్ తో తెలుస్తుంది అన్నారు . ప్రైవేటు ఉద్యోగుల ఐక్యత ప్రధానమని తెలిపారు. రైతులకు నాణ్యమైన పురుగు మందులు అందించడంలో ప్రతి ఒక్కరూ సలహా సూచనలు అందించాలన్నారు. రైతే దేశానికి వెన్నెముక అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఎంప్లాయిస్ కు అభినందనలు తెలిపారు. తొలుత వారిని ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడియాల భరత్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసుల నర్సి రెడ్డి, ఉపాధ్యక్షులు చింతకుంట్ల రామకృష్ణారెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ మక్బుల్ పాషా, కోశాధికారి మెట్టెల సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండేటి రణధీర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లు బిక్షమారెడ్డి , ఇర్ల సోమశేఖర్ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# మదర్ డైరీ ఎండి కృష్ణ రాజీనామాకు కారణం ఏమిటి

**తిరిగి కొనసాగింపు పట్ల డైరెక్టర్ల ఉత్సాహం ఎందుకు.**
**... తవ్వుతున్న కొద్ది బయటపడుతున్న ఎండి అక్రమాల చిట్టా....**
**. పాడి రైతుల సంక్షేమంకై పనిచేయాలని విన్నపం...**

రాజాపేట డిసెంబర్ 28 ప్రభాతవా

మదర్ డైరీ డైరెక్టర్ ఎండి కృష్ణ అక్రమాల చిట్టా బయటపడుతుంది. గతంలో ఎండి కృష్ణ ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చింది, వెంటనే డైరెక్టర్లు ఆయనను కొనసాగించాలని ఎందుకు తీర్మానించాల్సి వచ్చింది అనే విషయం గోప్యంగా ఉంచుతున్నారు. మదర్ డైరీ లాభాలలో ఉందని తీర్మానించిన బోర్డు వెంటనే అదే సమావేశంలో నష్టాలలో ఉందని తీర్మానించడం విచిత్రమైన విషయం. 35 కోట్ల రూపాయల నష్టంలో ఉందని బోర్డు లో తీర్మానం చేసిన డైరెక్టర్లు , చైర్మన్ తిరిగి అదే సమావేశంలో 2024 సంవత్సరంలో ఒకటి పాయింట్ 45 కోట్ల లాభం, 45 లక్షల ఇన్కమ్ టాక్స్ చెల్లించడం జరిగిందని ప్రకటించడం గొప్ప విషయం. ఎన్డిడిపి కి అప్పగించినందుకు ఎండి కొందరు డైరెక్టర్ల సహకారంతో అడ్డుకాలు వేస్తున్నట్లు ఆయన చేసిన పొరపాట్ల వల్ల స్పష్టమవుతుంది. ప్రభాస్ ఎంటర్ప్రైజెస్, ఆర్ వెంకట్ రామ్ రెడ్డి, వెంకటయ్య రిపోర్టు, ఓం డైరీ, శ్రీ ప్రియ, చాణక్య, కంపెనీలకు పాల క్రయ విక్రయాలు, నోట్ ఫైల్, తప్పుడు ఉత్తర్వుల జారి, యాక్సిస్ బ్యాంకు అధికారులను తప్పుదోవ పట్టించడం, ట్యాంకర్ల పాలు తప్పుడు లెక్కలు లాంటి అక్రమ బాగోతాలు ఎండి కృష్ణ చేయడం వెనక కొందరు డైరెక్టర్ల హస్తం ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఎనిమిదిన్నర కోట్ల లాభాల్లో ఉన్న మదర్ డైరీ ఒక్కసారిగా నష్టాల్లోకి కురుకుపోవడం వెనుక ఉన్న వారి పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మదర్ డైరీ చైర్మన్ పదవిని కొనుగోలు చేసుకునేందుకు కొందరు డైరెక్టర్లు ఉత్సాహం చూపుతుండగా, ప్రస్తుత చైర్మన్ దిగిపోవాలని మరికొందరు, ఎన్డిడిపికి అప్పగించాలని కొందరు డైరెక్టర్లు ఇలా వారికున్న పరిస్థితులను బట్టి వ్యవహరిస్తున్నారు. ఇలా మదర్ డైరీలో నీ అక్రమాలు ఒకటొక్కటిగా బయటకు వస్తుండడంతో ఎంతో కష్టపడి పాలు సేకరిస్తున్న పాడి రైతుల కష్టాన్ని దోచుకోవడం, వారిని మోసం చేయడం న్యాయం కాదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రైతులకు ఉన్న పాల బకాయి బిల్లులు వెంటనే చెల్లించి మదర్ డైరీ రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# శభాష్ పంతులు
## డ్రగ్స్ నిషేధంపై విచిత్ర వేషధారణలో ఉపాధ్యాయుడు అవగాహన



అనంతగిరి డిసెంబర్ 28 ప్రభాత వార్త:

గంజాయి మత్తు పదార్థాల నిషేధంపై ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు విచిత్ర వేషధారణలో ప్రజలకు,యువతకు చైతన్యాన్ని నింపుతున్న తీరు పలువురు శభాష్ అంటున్నారు.సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయ పనిచేస్తున్న సామాజిక కార్యకర్త రాచకొండ



ప్రభాకర్ గంజాయి డ్రగ్ మత్తు పదార్థాల నిషేధంపై అలుపెరగని శ్రామికుడిలా కృషి చేస్తున్నాడు.ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు వారంత సంతలు రెడ్డి ప్రాంతాల్లో రాష్ట్రవ్యాప్తంగా తిరిగి డ్రస్సు కేథంపై ప్రజల్లో చైతన్య నింపుతున్నారు. డ్రస్సు వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ ఫ్లెక్సీ తో విచిత్ర వేషధారణతో కరపత్రాలు పంచుతూ పలురు వద్ద ప్రశంసలు అందుకుంటున్నారు.దీనిలో భాగంగా మండల కేంద్రంలో వరి నాట్లు వేస్తున్న రైతు కూలీల వద్దకు వెళ్లి గంజాయి డ్రగ్స్,మత్తు, పదార్థాల నిషేధంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు యువత దానిపై ప్రాణాలు వదిలేస్తున్నారని మత్తు పదార్థాలకు నా వంతుగా విచిత్ర వేషధారణలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నానని ఇది భారతీయ పౌరుడుగా నా బాధ్యత అని తెలిపారు.

# మావోయిస్టు నేత పాక హనుమంతు అంతిమయాత్ర
# శోకసంద్రంగా పుల్లెంలగడ్డ

**....భారీ బందోబస్తు మధ్య అంతిమయాత్ర**
**..కన్నీటి వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులు**
**భావోద్వేగానికి లోనైన గ్రామస్తులు**
**నిశ్శబ్దంగా మారిన గ్రామ వీధులు**
**..వివాదాస్పద జీవితం.. విషాదాంతం**

చండూరు రూరల్, ,ప్రభాతవార్త:

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గడ్డపై జన్మించిన పాక హనుమంతు అలియాస్ గణేష్ అంతిమయాత్ర ఆయన స్వగ్రామంలో హృదయ విదారకంగా జరిగింది.ఒడిశా రాష్ట్రం కంధమాల్ జిల్లా అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి









చెందిన ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకురాగానే గ్రామమంతా శోకసంద్రంగా మారింది.గ్రామ వీధులన్నీ నిశ్శబ్దంగా మారగా,ఎక్కడ చూసినా విషాద ఛాయలే కనిపించాయి.ఒకప్పుడు ఆడుకున్న నేల,తిరిగిన బాటలు,మాట్లాడిన మనుషుల మధ్యే పాక హనుమంతు అంతిమ ప్రయాణం సాగడం గ్రామస్తులను కన్నీళ్లపాలు చేసింది.

**భారీ బందోబస్తు మధ్య అంతిమయాత్ర:**

హనుమంతు మావోయిస్టు ఉద్యమంలో కీలక నేత కావడంతో,అంతిమయాత్ర సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.గ్రామ ప్రవేశ ద్వారాలవద్ద భద్రతా సిబ్బంది పహారా కాసి,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.భద్రతా దళాల నిఘా మధ్యే భౌతికకాయాన్ని గ్రామంలోకి తీసుకువచ్చి,సంప్రదాయ పద్ధతుల్లో అంత్యక్రియలు నిర్వహించారు.కన్నీటి వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులుపాక హనుమంతు మృతి వార్తతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. సోదరులు సోదరిమణులు ఆయన భౌతికకాయాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు.ఏ దారిలో నడిచాడన్నది వేరే విషయమైనా కానీ ఆయన మా బిడ్డ" అంటూ గ్రామస్తులు చేసిన ఆవేదన అందరి హృదయాలను కదిలించింది.బంధుమిత్రులు, గ్రామ పెద్దలు కుటుంబాన్ని ఓదార్చుతూ,ఈ విషాదాన్ని భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు.గ్రామస్తుల భావోద్వేగంపాక హనుమంతు జీవితం వివాదాస్పదమైనదైనా, ఆయన గ్రామానికి చెందిన వ్యక్తిగా చాలామంది గుర్తుచేసుకున్నారు."చిన్నప్పటి హనుమంతు వేరే కాలక్రమంలో జీవితం వేరే దారి పట్టింది" అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అంతిమయాత్రలో పాల్గొన్న పలువురు నాయకులు వివిధ గ్రామాల ప్రజలు గ్రామస్తులు, ఒక మనిషి జీవితం ఎలా మలుపులు తిరుగుతుందో పాక్ హనుమంతు కథ చెబుతోందని వ్యాఖ్యానించారు.

**నక్సలిజం వైపు అడుగులు.. :**

వివాదాస్పద ప్రయాణం పుల్లెంల గ్రామానికి చెందిన పాక హనుమంతు యువకుడిగా ఉన్నప్పుడే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. క్రమంగా పార్టీలో ఎదిగి, కేంద్ర కమిటీ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వహించినట్టు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రయాణం చివరికి ఆయన ప్రాణాలను తీసుకెళ్లిందని పలువురు అభిప్రాయపడ్డారు."ఆయన ఎంచుకున్న మార్గం ఏదైనా, చివరికి మిగిలింది కన్నీళ్లే" అని గ్రామ పెద్దలు వ్యాఖ్యానించారు.ఎన్‌కౌంటర్ నేపథ్యంఒడిశా రాష్ట్రం కంధమాల్ జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు – మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో పాక హనుమంతు సహా పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నిశ్శబ్దంగా మారిన స్వగ్రామంఅంత్యక్రియలు పూర్తయ్యాక గ్రామమంతా నిశ్శబ్దంలో మునిగిపోయింది.ఒక వ్యక్తి జీవితం ముగిసిన వేళ, రాజకీయాలు, సిద్ధాంతాలు పక్కనపడి మిగిలింది మాత్రం విషాదమే.పాక హనుమంతు అంతిమయాత్రతో మునుగోడు పుల్లెంల గ్రామ గడ్డ మరోసారి కన్నీళ్ల సాక్షి గా నిలిచింది.

# అయ్యప్ప స్వామి మహాపడి పూజలో సుదగాని



ఆలేరు,డిసెంబర్ 28,ప్రభాతవా

ఆలేరు పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ నాయకులు, ఆత్మీయులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య స్వామి ఆశీస్సులు అందించారు. అనంతరం భక్తులతో కలిసి అయ్యప్ప స్వామి మహిమను స్మరించుకుంటూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,కుళ్ల వెంకటేష్, గురు స్వామి వెంకటేష్, మల్లెల శ్రీకాంత్,కుళ్ల మధు, అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ముగింపు

నాంపల్లి, 28డిసెంబర్,ప్రభాతవార్త:

నాంపల్లి మండల కేంద్రంలో ఉప్పరిగూడెం గ్రామంలో పాక వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆదివారం ముగిసిందని పాక ఇంచార్జ్ డాక్టర్ జి.ఇందిర,లారీ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ ఎం.రాజలింగం తెలియజేశారు.సన్నాల ధాన్యం రైతులు 148,బస్తాలు 8499 క్వింటాలు,3.399 కేజీలు అని తెలియజేశారు. దొడ్డు ధాన్యం రైతులు 6,921 బస్తాలు 2768



క్వింటాల 40 కేజీలు అని,మొత్తం 223 బీపీటి, దొడ్డు కలిపి 6 వేల 168 క్వింటాళ్లని తెలిపారు. సాయి నారాయణ పాల్వాయి రైస్ మిల్ ,మహావీర్ కురంపల్లి,సాయి లక్ష్మి గుమ్మడవెల్లి,మణికంఠ చండూర్ రైస్ మిల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు వరి ధాన్యంలో పెళ్ళలు,రాళ్లలేకుండా,తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గాలెంక విజయ్ కుమార్, భవాని, బూచప్పమ్మ, వెంకటమ్మ,

# 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కొండమల్లేపల్లి, 28డిసెంబర్, ప్రభాతవార్త:**

141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి హాజరై, పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి ప్రజా సంక్షేమ పాలనవరకు కాంగ్రెస్‌పార్టీ చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ, నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రస్తుత మండల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రాంతాన్ని పున:నిర్మాణం చేపట్టాలి

**కొండమల్లేపల్లి, 28డిసెంబర్, ప్రభాతవార్త:**







కొండమల్లేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంతాన్ని కుదించాలనే కొంతమంది అధికారులు కుట్రలని భగ్నంచేస్తూ, మన తలరాతలని మార్చిన డా. అంబేద్కర్ విగ్రహ పునరుద్ధరణ సుందరీకరణని డిమాండ్ చేస్తూ నేడు(సోమవారం) రోజున కొండ మల్లేపల్లి లో జరిగే అధికారులుదళిత నాయకుల సమన్వయ స ొ వ ా ఎ ే శ ా ని కి ఎస్సీ, ఎస్టీ, బిసి, ఉద్యోగులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాల నాయకులు అందరూ హాజరవ్వాలని దళిత బహుజన జెఏసి నాయకులు విజ్ఞప్తి చేశారు. కొండమల్లేపల్లి సర్కిల్లో, నాలుగు రోడ్ల కూడలిలో దేవరకొండ నియోజకవర్గానికే తలమానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహ ప్రాంతం అధికారుల పాలనలో ఇంతకాలం నిర్లక్ష్యానికి గురైన విషయం మన అందరికీ తెలిసిందేనని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన నూతన పాలక మండలి పాలనలో అయినా చుట్టూ పూలమొక్కలు, వాటర్ ఫౌంటైన్, లైటింగ్ తో కళకళలాడుతుందని ఇన్నాళ్ళుగా ఆశతో ఉన్నాంమని వారు అన్నారు. కానీ ప్రస్తుతం కొంతమంది వల్ల విగ్రహ ప్రహరీ కొంత తొలగించటం గతంలో ఓ.సీ లు, బి.సీ లు అధికారులుగా ఉన్నపుడు సైతంలేని దుస్థితి బాబాసాహెబ్ కి నేడు రావటం ఎవరూ ఊహించని పరిణామమని, బాబాసాహెబ్ ఆశయ సాధకులుగా ఈ దుశ్చర్యలని మనం అడ్డుకొని తీరాల్సిందేనని పిలుపునిచ్చారు. ఎవరైనా, ఉద్దేశ్యపూర్వకంగా మా మనోభావాలు దెబ్బతీస్తే, డా. అంబేద్కర్‌కి అవమానం జరిగేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోలేమని హక్కులు, అధికారం అందించిన అంబేద్కర్ మర్యాదని కాపాడటానికి ప్రతి ఒక్కరూ కదలి రావాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాంపల్లి, 28డిసెంబర్, ప్రభాతవార్త:**





దేశంలో బడుగు బలహీన వర్గాల, నిరుపేదలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నాంపల్లి మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తానందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం కాలం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఎన్నో కీలక సంస్కరణలకు కాంగ్రెస్ పార్టీ మైలురాయిగా నిలిచి, బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు అండగా నిలబడిందని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో కలిసి నాంపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పైన ఉందనీ, ప్రతి ఒక్కరం నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలకు అందే సంక్షేమ పథకాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతిరెడ్డి, పెద్దిరెడ్డి రాజు (సంజీవరెడ్డి), ీ ఏసీఎస్ ఛైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ధ్యక్షులు నేతాల కొండల్, విధ గ్రామాల సర్పంచులు ఎరెడ్ల నారాయణ రెడ్డి, ఎల్లేపల్లి శ్రీనివాస్ రెడ్డి, ెలకొండ దుర్గయ్య, ేనావత్ చందు, రాజేందర్, ముమ్మడి కృష్ణారెడ్డి, వెంకన్న, పర్వతాలు, ఏసు, గోవర్ధన్, బొమ ్మ సంతోషశేఖర్, జంపాల లక్ష్మీ ్మ సైదులు, మాజీ సర్పంచులు అంగిరేకుల పాండు, దామెర యాదగిరి, పట్టణ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి విష్ణుమూర్తి, బుషిపాక సంజీవ, ఈద శేఖర్, మాల్ మార్కెట్ కమిటీ మెంబర్ పూల యాదగిరి, కోరే కిషన్, గాదెపాక నాగరాజు, మహిళా నాయకులు బిరుదోజు యాదమ్మ, ఎస్కే అశ్రాభిచాంద్, వల్లీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో పశువుల చికిత్స స్టాండు ఏర్పాటు



**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఆదివారం పశువుల చికిత్స నూతన స్టాండ్ ను గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడే కంటే రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసినందున సంతోష వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత రైతులు వినియోగించుకోవాలని అన్నారు. అలాగే పశు వైద్య సిబ్బంది సైతం సకాలంలో స్పందించి పశువులకు, గొర్రెలకు, మేకలకు చికిత్స చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచెరు రాజేందర్, తూటి రమేష్, లావుడియ వెంకన్న, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, ఇస్లావత్ వీరు, భాగవత్ సురేష్, స్వామి, శివ, గోపాలమిత్ర ప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక హమాలీ కార్మికులను కొనసాగించాలి

## ౹హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మునీశ్వర్



**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార**

గోదాములలో ఇతర రాష్ట్రాల వారు కాకుండా స్థానిక హమాలీ కార్మికులను పనిలో కొనసాగించాలని జిల్లా అధ్యక్షులు బొంపల్లి మునీశ్వర్ అన్నారు. చెన్నారావుపేట గ్రామ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సంబంధించిన బియ్యం గోదామును ఆదివారం సందర్శించారు. అనంతరం స్థానిక హమాలీ కార్మికుల సమక్షంలో ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు గోదాములలో ఇతర రాష్ట్రాల కార్మికులు పనిచేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం వారినే పనిలో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎదురబోయిన సాంబయ్య, అరిగల రాజు, పిట్టల సుధాకర్, లక్క కుమారస్వామి, మార్గం రాజ్ కుమార్, జయపాల్, కార్తీక్, కుమారస్వామి, చిరాబోయిన పాణి, మల్లయ్య పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 28, ప్రభాత వార్త :**

దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని మండల ప్రధాన కార్యదర్శి నడి గోటిరాము అన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 141 ఆవిర్భావ దినోత్సవ జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేక మంది త్యాగ ధనులను అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన ఘనత సోనియా గాంధీ అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగంలో దేశం లోని నెంబర్ గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్ల ప్రభుత్వ ప్రజ రంజక పాలన సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి ,నూతన సర్పంచులు ఉప సర్పంచులు, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చామా

**చండూరు రూరల్, 28డిసెంబర్, ప్రభాతవార్త:**

తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ ఇటీవల మరణించారు. అతని కుటుంబ సభ్యులను ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి సర్పంచ్ బోయపల్లి రాజు, బోయపల్లి రమేష్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఛైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్త బోయపల్లి రాములు, బంగారిగడ్డ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్, సుంకరి శివనారి, బోయపల్లి సైదులు, సాపిడి శ్రీను. తదితరులు ఉన్నారు.

## గోపాలమిత్ర ఔదార్యం... మూగజీవాలను కాపాడిన వైనం..

కట్టంగూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త,



కట్టంగురు మేజర్ గ్రామ పంచాయతీ లో మేకల పెంపకం దారులు మేడి శంకర్, మేడి శ్రీనివాస్ లు రోజువారీగా మేకలను మేత కోసం తీసుకపోగా మార్గ మధ్యంలో విషయం ఆహారం తిని మూడు మేకలు మేకపోతులు తిని కింద పడి కోటుకుంటన్న సమయం వారు గుర్తించి గోపాలమిత్ర చేరుకు శ్రీనివాస్ కు చరవాణీ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వేంటనే సంఘటన స్థలానికి చేరుకుని డాక్టర్ రవి సలహా మేరకు ప్రథమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా రైతులు గోపాల మిత్ర చెరుకు శ్రీనివాస్ సేవల గురించి ప్రశంశలు కురిపించారు.

## నార్ల గుట్టలో శ్రీ ఉత్తర గిరి కరుణా లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం

రండి తరలి రండి.....



**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 28** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మాంగ్ర కక్కిరేణి శివార్లలో నార్ల గుట్టపై నెలవైఉన్న శ్రీ ఉత్తగిరి కరుణలక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం ఈనెల 30వ తేదీన ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించ బడుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కళ్యాణ మహోత్సవంలో ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, స్వామి వారి ఎదురుకోలు, స్వామి వారి పాద ప్రక్షాళన, నూతన పట్టు వస్త్రాలు,స్వామి వారి అమ్మవారి జిలుకర బెల్లం, కళ్యాణ తంతు అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఆయన తెలిపారు. స్వామి వారి కళ్యాణం గుట్ట క్రింద పాదాల వద్ద జరుగునని భక్తులు గమనించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాంగ్ర, కక్కిరేణి,ఉత్తటూర్, పిల్లిగూడెం, తిరుమలగిరి, వనిపాకల చుట్టు ఉన్న గ్రామాల ప్రజలు, ఇతర ప్రాంతాల భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి ప్రాత్రలు కాగలరని కోరారు.

## పెన్షన్లను పంపిణీ చేసిన సర్పంచి కుంభం అనిల్ రెడ్డి

కట్టంగూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త,



అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండలంలోని పందెనపల్లి నూతన సర్పంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం అందజేసే నెలవారి వితంతు, వికలాంగ, వృద్ధాప్య, ఒంటరి మహిళా పెన్షన్లను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు అందజేసే సిబ్బంది వృద్ధులకు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అనువైన ప్రదేశాల్లో అందజేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలోని వివిధ వార్డులను సందర్శించి ప్రజా సమస్యలను ప్రజల ద్వారా వారు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమం లో గద్దపాటి రాములు, అర్పిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవ చేస్తా

సోనియా గాంధీది త్యాగాల కుటుంబం
ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర
కెసిఆర్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడు
నీ కూతురు అడిగిన దోచుకున్న సొమ్ముకు లెక్కలు చెప్పు
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి
కాంగ్రెస్ యువ చైతన్య సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 28** కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి శివాజీ నగర్, రామగిరి, బస్టాండ్, ప్రకాశం బజార్ మీదుగా క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కోమట రెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అన్నారు. తనను 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్గొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చు కోలేనిదని అన్నారు నల్గొండ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మట్టి రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తానని పేర్కొన్నారు. నల్లగొండలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే వేలకోట్లతో రోడ్ల పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. పేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేదని, ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దోచుకు తిన్నారని ఆరోపించారు. కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా బయట ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. కెసిఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి వస్తే కేసీఆర్ ను ఉతికి ఆరేవేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరును తొలగించిందని ధ్వజమెత్తారు. జనవరి 5 నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో దీనిపై ఉద్యమం కొనసాగు తుందని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు పార్టీల కైతంగా అభివృద్ధి చేయాలని అన్నారు.ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నాడని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోనడం జరుగుతుందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో 45 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు...కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీతో నలగొండ పట్టణం పార్టీ శ్రేణులతో కిక్కిరిసింది. నల్గొండ నియోజకవర్గంలో నుంచి పార్టీ శ్రేణులంతా వేలాదిగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరబోయిన బిక్షం యాదవ్, ఆర్టిఏ మెంబర్ కుసుకుంట రాజిరెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, బద్దం సుధీర్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పొగాకుల సతీష్, కట్ట బోయిన పవన్ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటున్న సర్పంచ్

: వంగల శ్రీనివాస్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి, 28 డిసెంబర్ ప్రభాతవార్త:** పిఏపల్లి గ్రామపంచాయతి కొత్తగా ఎన్నికైన సర్పంచి వంగాల శ్రీనివాస్ రెడ్డి గ్రామాల్లో ప్రజల ఇంటింటికీ, ప్రతి వార్డు తిరిగి వెళ్లి మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెపుతున్నారు. ఇలా చేయడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించడమే కాక గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని ప్రజలతో చెపుతున్నారు. ప్రజలను కలిసి, వారి ఇబ్బందులను స్వయంగా విని వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని కార్యదర్శి తో కలిసి ప్రజలతో మాట్లాడుతున్నారు, పీఏ పల్లి గ్రామపంచాయతీని ఆదర్శంగా మార్చడానికి ప్రజల సలహాలు సూచనలను తీసుకొని ప్రణాళికలు రచించడం, ప్రజల పట్ల తమ బాధ్యతను చాటుకుంటూ, ప్రజలను గ్రామంలో అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడతామని ఆయన అన్నారు.

## రాజకీయ పదవుల్లో ప్రాతినిధ్యం పెరగాలి

– గౌడ సంఘం బొడిగె అంజయ్య గౌడ్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా గౌడ్ లు ఐక్యంగా నిలిచి రాజకీయ పదవుల్లో తమ ప్రాతినిధ్యాన్ని పెంపొందించుకు నేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కల్లు గీత పారిశ్రామిక సహకార పరపతి సంఘం (గౌడ సంఘం) అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్ కోరారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఈనెల 11న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి, వార్డు సభ్యులకు ఆదివారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్తో పాటు వార్డు సభ్యులు బొడిగె ఇందిరా బాలరాజు గౌడ్, బొడిగె రాధిక ప్రభాకర్ గౌడ్, గోపగోని పారిజాత లింగస్వామి గౌడ్ లకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. గౌడలు రాజకీయంగా మరింత ఎదగాల్సిన సమయం ఆసన్నమైందని, రానున్న ఎన్నికల్లో గౌడ కులస్తులు విజయం సాధించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం పెద్దలు, డైరెక్టర్లు, సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

